# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 174 గురువారం 16-05-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

### తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# వైపరీత్యాలు.. భారత్‌లో ఇక నిత్యకృత్యమేనా?

**ఢిల్లీ: భూగోళంపై నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. ఆ కారణంగా చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పుల గురించి శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉన్నారు. అందుకు తగ్గట్టే వాతావరణంలో సహజంగా ఏర్పడే పరిస్థితులు తీవ్రరూపం దాల్చి వైపరీత్యాలుగా మారుతున్నాయి. వేసవిలో గాలి దుమారాలు సహజం. కానీ వాటి తీవ్రత ఊహించని రీతిలో పెరిగి మహానగరాలను వణికిస్తున్నాయి. మనుషుల ప్రాణాలు తీస్తున్నాయి. గాలి దుమారాలు, ధూళి తుఫాన్లు, వర్షాల తీవ్రత నానాటికీ పెరగడం ఒకెత్తయితే.. ఇలాంటి విపత్తుల సంఖ్య కూడా పెరుగుతూ పోతోంది . ఈ మధ్య కొద్ది రోజుల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న కొన్ని ఘటనలను పరిశీలిస్తే.. దేశ ఆర్థిక రాజధాని ముంబై నగరంపై ప్రచండ వేగంతో కూడిన గాలులతో ధూళి తుఫాను విరుచుపడింది.**



ఈ ధాటికి ఘట్కోపర్ ప్రాంతంలో ఓ భారీ హోర్డింగ్ నిట్టనిలువుగా పక్కనే ఉన్న పెట్రోల్ బంక్‌పై కుప్పకూలింది. దాని కింద నలిగి 14 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 74 మంది తీవ్ర గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు .ఇదే రోజు గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్, గాంధీనగర్ సహా పలు ప్రాంతాల్లో ధూళి తుఫాను బీభత్సం సృష్టించింది. ఆ తర్వాత ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం విరుచుకుపడింది. రహదారుల పై వాహనాల రాకపోకలను స్తంభింపజేసింది.మే 10: దేశ రాజధాని ఢిల్లీ నగరాన్ని ధూళి తుఫాను అతలాకుతలం చేసింది. ఈ గాలి దుమారంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరో 23 మంది గాయాల పాలయ్యారు.ఏప్రిల్ 13: భారత వాతావరణ శాఖ హెచ్చరించినట్టే రాజస్థాన్ పై అనేక ధూళి తుఫాన్లు విరుచుకుపడ్డాయి. తీవ్రమైన వేగంతో కూడిన గాలుల ధాటికి కచ్చా గృహాలు సహా అనేక నిర్మాణాలు దెబ్బతిన్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడ్డాయి.

**భూతాపమే కారణం..**

అతి భారీ వర్షాలు, తీవ్రమైన వేడి గాలులుతో పాటు తరచుగా సంభవిస్తున్న అతి తీవ్ర ధూళి తుఫాన్లు, గాలి దుమారాలకు భూతాపమే కారణమని పాఠశాల విద్యార్థిని అడిగినా చెబుతాడు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెట్రాలజీ అధ్యయనం ప్రకారం 1950 నుంచి నమోదైన ఘటనలను పరిశీలిస్తే వాతావరణ మార్పుల కారణంగా సంభవిస్తున్న వైపరీత్యాల సంఖ్య మూడు రెట్లు పెరిగిందని తేలింది. ఈ సమాచారాన్ని 'నేచర్ కమ్యూనికేషన్స్' పేరుతో నిర్వహిస్తున్న సైన్స్ మ్యాగజీన్లో ప్రచురించింది.

ఇలాంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, విపత్తుల కారణంగా అనూహ్య స్థాయి వరదలు సంభవిస్తూ ప్రజల ఆస్తి, ప్రాణ నష్టాలు కలుగజేస్తున్నాయని పేర్కొంది. భారత్‌లో ఎక్కువగా ఉత్తర, మధ్య భారత రాష్ట్రాల్లో ఇలాంటివి చోటుచేసుకుంటున్నాయి. గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, ఝార్ఖండ్, అస్సాం, మేఘాలతో

మిగతా 2లో

# నేను హిందూ, ముస్లిం పేరు ఎత్తలేదు..
## 'అధిక సంతానం వారు' వ్యాఖ్యలపై ప్రధాని మోదీ వివరణ

- అధిక సంతానంతో బాధపడుతున్న పేదలను ఉద్దేశించే మాట్లాడానని స్పష్టీకరణ
- హిందువులు, ముస్లింలంటూ వేరు చేసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయబోనని వ్యాఖ్య
- ఒకవేళ అలా చేస్తే ప్రజాజీవితంలో కొనసాగే అర్హత కోల్పోతానని వెల్లడి
- గోధ్రా అల్లర్ల పేరుచెప్పి ముస్లింలలో తనకున్న ఇమేజ్ ను ప్రత్యర్థులు చెడగొట్టారని మండిపాటు
- నేటికీ తన స్నేహితుల్లో చాలా మంది ముస్లింలేనన్న మోదీ

**ఢిల్లీ:** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను చేసిన 'అధిక సంతానం ఉన్నవారు' వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ వివరణ ఇచ్చారు. తాను కేవలం ముస్లింలను ఉద్దేశించి అనలేదని.. అధిక సంతానంతో ఇబ్బంది పడుతున్న ప్రతి పేద కుటుంబం గురించి ఆ మాటలు అన్నానని స్పష్టం చేశారు. ఒకవేళ హిందూవులు, ముస్లింలంటూ తాను వేరు చేసి మాట్లాడితే ఆ రోజు నుంచి ప్రజాజీవితంలో కొనసాగే అర్హత కోల్పోతానని వ్యాఖ్యానించారు. న్యూస్ 18 చానల్ కు తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశంపై ప్రధాని సుదీర్ఘంగా మాట్లాడారు. 'నేను ముస్లింల పట్ల ప్రత్యేక ప్రేమ కనబరచను. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నేను పనిచేయను. అందరితో కలసి అందరి అభివృద్ధి అనే నినాదాన్నే నమ్ముతాను. కానీ నేను ఆ మాటలు అన్నట్లు ప్రచారం కావడం నన్ను షాక్ కు గురిచేసింది. అధిక సంతానం ఉన్నవారి గురించి నేను మాట్లాడితే అది ముస్లింలను ఉద్దేశించే అని ఎవరు చెప్పారు? పేద కుటుంబాలన్నింటిలోనూ ఈ పరిస్థితి నెలకొంది. పేదరికం ఉన్న చోట మతంతో సంబంధం లేకుండా అధిక సంతాన సమస్య ఉంటుంది. నేను హిందువు లేదా ముస్లిం పేరు ఎత్తలేదు. ఎందరు పిల్లల బాగోగులు చూసుకోగలరో అంతమందినే కనాలి. ప్రభుత్వమే మీ పిల్లల బాగోగులు చూసుకోవాలనే పరిస్థితి కల్పించకూడదు' అని మోదీ వ్యాఖ్యానించారు.తాను గుజరాత్ సీఎంగా



ఉన్నప్పుడు 2002లో గోధ్రా రైలు దహనం ఘటన అనంతరం జరిగిన అల్లర్ల గురించి మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. గోధ్రా అల్లర్ల పేరుచెప్పి ముస్లింలలో తనకున్న ఇమేజ్ ను తన రాజకీయ ప్రత్యర్థులు చెడగొట్టారని మోదీ పేర్కొన్నారు.'ఇది ముస్లింలకు సంబంధించిన అంశం కాదు. ముస్లింలు వ్యక్తిగతంగా

మిగతా 2లో

# బోల్ గార్డ్ 11 రకం పత్తి విత్తనాలు సిద్ధం చేయండి.. మంత్రి తుమ్మల

- ఈ ఏడాది 60.53 లక్షల ఎకరాలలో పత్తి సాగు అందుకు అనుగుణంగా విత్తనాలు రెడీ
- పత్తి విత్తనం ప్యాకెట్ ధర రూ.864 - అంతకంటే ఎక్కువ అమ్మితే డీలర్లపై చర్యలు
- వ్యవసాయ శాఖాధికారుల సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి.



**హైదరాబాద్:** ఖరీఫ్ 2024లో రాష్ట్రంలో దాదాపు 60.53 లక్షల ఎకరాల్లో ప్రత్తి సాగు కాగలదని వ్యవసాయశాఖ అంచనా వేయగా, దానికి సరిపడా పత్తి విత్తనాలను మే చివరి నాటికి రైతులకు అందుబాటులో ఉంచే ఏర్పాటు చేసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. 2021లో 60.53 లక్షలు ఉన్న ప్రత్తి విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ 2023లో 45.17లక్షలకు వచ్చిందనీ, ఐనప్పటికీ ప్రపంచ మార్కెట్లో ప్రత్తికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈసారి విస్తీర్ణం పెరిగే అవకాశముందన్నారు.. దీనికి తగ్గట్టుగానే బీజీ11 రకం విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు.ఒనేడు హైదరాబాద్ సచివాలయంలో జరిగిన వ్యవసాయ శాఖ అధికారుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ%ౌ% గతేడాది 90 లక్షల ప్యాకెట్లు అమ్ముడుపోగా, ఈసారి 120 లక్షల ప్యాకెట్లను మార్కెట్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రెండు దఫాలు సంబంధిత అధికారులు, విత్తన కంపెనీలతో సమావేశం జరిపి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈసారి బోల్ గార్డ్ 11 రకం ప్రత్తి విత్తన ప్యాకెట్ గరిష్ట ధరను రూ.864.00 గా నిర్ణయించిదని, ఏ ఒక్క డీలరైనా, అంతకంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా విత్తన సరఫరాలో ఇబ్బందులు సృష్టిస్తే ఏ కంపెనీని ఉపేక్షించబోమని, రైతుల ప్రయోజనాలకు భంగం కల్గించే ఏ చర్యను ఈ ప్రభుత్వం సహించబోదని, విధుల పట్ల అలసత్వం వహించినా అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా తనిఖీ బృందాలు ఏర్పాటు చేసుకొని, ఎప్పటికప్పుడు అమ్మకాలను పర్యవేక్షిస్తూ నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను
# కుప్పకూల్చింది: హరీశ్ రావు

- కరెంట్ కోతల విషయంలో వైఫల్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించడం లేదని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై అభాండాలు మోపడాన్ని తాను ఖండించిన హరీశ్ రావు
- ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన విద్యుత్ వ్యవస్థను నిర్మించామని వ్యాఖ్య



**హైదరాబాద్:** ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను కుప్పకూల్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. కరెంట్ కోతల విషయంలో వైఫల్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించలేదన్నారు. ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై అభాండాలు మోపడాన్ని తాను ఖండిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేసిందన్నారు. ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన విద్యుత్ వ్యవస్థను నిర్మించామన్నారు. కరెంట్ కోతలు సరిదిద్దాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి లేదన్నారు.

# రైతాంగాన్ని నిలువున ముంచిన కాంగ్రెస్- కెటిఆర్

- కష్టాల కడగండ్లలలో రైతన్నలు
- ధాన్యం కొనుగోళ్లు జరగక ఇక్కట్లు
- హమాలీల కొరతతో కొత్త కష్టాలు
- రైతుల సమస్య పరిష్కారం కోసం
- రోడ్డు ఎక్కుతాం.. రేవంత్ ను నిలదీస్తాం
- తెలంగాణ భవన్ ప్రెస్ మీట్ లో కెటిఆర్



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . రైతులు కష్టాల కడగండ్లలో ఉన్నారని అయినా .. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు ప్రస్తుతం తెలంగాణ రైతాంగం దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు లు స్తంభించిపోయాయని అన్నారు. తెలంగాణ భవన్ లో నేడు ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, వ్యవసాయరంగాన్ని పర్యవేక్షించే వ్యవస్థ లేదన్నారు. కామారెడ్డి లో రైతులు రోడ్లు ఎక్కరని తెలిపారు. హమాలీ లా కొరత ఉందన్నారు. ఎన్నికలు ముగిశాయి కాబట్టి ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు మీద దృష్టి పెట్టాలని సూచించారు. తరుగు లేకుండా రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒక్క దగ్గర కాదు చాలా చోట్ల ఇదే పరిస్థితి అన్నారు. రైతులు ఆందోళనలో ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇరువై ఐదు,ముప్పై రోజులుగా ధాన్యం తీసుకు వచ్చిన కొనుగోలు చేయడం లేదన్నారు. తడిసిన దాన్యం,తరుగు లేకుండా ఎఫ్ సి ఐ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు.. క్వింటాల్‌కి బోనస్.. రుణమాఫీ అయ్యేంత వరకు తాము రైతుల వెంట ఉంటామన్నారు. అవసరం అయితే రైతుల కోసం ధర్నాలు, దీక్షలు నిర్వహిస్తామని,..రోడ్ల మీదకు వస్తామని

మిగతా 2లో

# ప్రధాని మోదీ ఆస్తుల విలువ ఎంతో తెలుసా?

- నిన్న వారణాసిలో ఎన్నికల నామినేషన్ వేసిన మోదీ
- తన మొత్తం ఆస్తులు రూ.3.02 కోట్లుగా పేర్కొన్న వైనం
- ఇల్లు, కారు, భూమి వంటి స్థిరచరాస్తులు లేవన్న ప్రధాని
- ఎఫ్‌డీ, ఎన్ఎస్‌సీల్లో పెట్టుబడులు

**ఢిల్లీ:** వారణాసిలో ఎన్నికల నామినేషన్ వేసిన ప్రధాని నరేంద్ర మోదీ తన ఆస్తులు మొత్తం రూ.3.02 కోట్లుగా పేర్కొన్నారు. తన వద్ద రూ.52,920 నగదు ఉందని వెల్లడించారు. అయితే, భూమి, కారు, ఇల్లు వంటి స్థిరచరాస్థులేవీ లేవని తన

మిగతా 2లో



## కాశీలో మోదీతో తలపడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ నేపథ్యం ఇదే..!

2



## పసిప్రాణం కోసం ఒక్కటైన సమాజం.. రూ. 17.5 కోట్ల ...జెక్షన్ కోసం 2నెలల్లో రూ. 9 కోట్లు సేకరణ!

2లో

# వైపరీత్యాలు.. భారత్‌లో ఇక నిత్యకృత్యమేనా?

పాటు పశ్చిమ కనుమలకు ఆనుకున్న గోవా, కర్ణాటక కోస్తా ప్రాంతం, ఉత్తర కర్ణాటకలో ఈ తరహా విపత్తులకు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇంటర్నేషనల్ ఫోరం ఫర్ ఎన్విరాన్‌మెంట్, సస్టెయినబిలిటీ అండ్ టెక్నాలజీ సంస్థ వ్యవస్థాపక సీఈవో చంద్ర భూషణ్ ఇసుక తుఫాన్లు పెరగడానికి కారణం భూతాపమే అని చెబుతున్నారు. భూమ్మీద ధూళిని ప్రభావితం చేసేవాటిలో గాలి వేగం, భూ ఉపరితలంపై తేమ, ఉష్ణోగ్రత, నీటి వనరులు వంటివి ఉన్నాయి. భూతాపం పెరిగినప్పుడు సహజంగానే భూ ఉపరితలంపై తేమ తగ్గి, పొడిబారిపోతుంది. దాని మీదుగా వీచే గాలుల వేగం పెరిగితే, ఆ ధూళి మొత్తం వాతావరణంలోకి చేరుతుంది. ఇలాంటి పరిస్థితులు కేవలం భారతదేశానికి మాత్రమే పరిమితం కాలేదు. అమెరికా పశ్చిమ మధ్య ప్రాంతాలతో పాటు మధ్యఆసియా దేశాలు, సహారా ఎడారి ప్రాంతంలో ఉష్ణోగ్రతల్లో పెరుగుదల నమోదైన సందర్భాల్లో ఇలాంటి ఘటనలు కూడా పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఉష్ణోగ్రత స్థాయి పెరగడంతో హీట్ వేవ్ (వేడి గాలులు), ఇసుక తుఫాన్లు పెరుగుతున్నాయి.టీచర్స్ ఎగెనెస్ట్ ది క్లైమేట్ క్రైసిస్ సభ్యుడు, రచయిత నాగరాజ్ అద్వే ఈ పరిణామాలను విశ్లేషిస్తూ.. వాతావరణ మార్పులకు, వైపరీత్యాలకు మధ్య సంక్లిష్ట సంబంధం ఉందన్నారు. సహజంగా వేడి వాతావరణం గాలుల వేగాన్ని పెంచుతుందని, అవి క్రమంగా ధూళి తుఫాన్లుగా మారతాయని అంటున్నారు. అడవుల నరికివేత, పచ్చదనాన్ని మాయం చేయడం వంటి మానవ తప్పిదాలు వీటికి మరింత దోహదం చేస్తున్నాయని, విపత్తుల తీవ్రతను కూడా పెంచుతున్నాయని వెల్లడించారు.

**భూతాపం ఎందుకు పెరుగుతోంది.?**

భూతాపాన్ని పెరగడానికి కారణాల్లో ముఖ్యమైనది భూమ్మీద గ్రీన్ హౌజ్ వాయువుల స్థాయి పెరగడమే. కార్బన్ డై ఆక్సైజ్ సహా మరికొన్ని వాయువులను గ్రీన్ హౌజ్ వాయువులుగా పేర్కొంటారు. భూగోళంపై ఇవి ఒక మోతాదులో ఉండకపోతే ప్రాణికోటి బ్రతకడం కూడా కష్టమే. సూర్య కాంతి లేని సమయంలో (రాత్రి వేళల్లో) భూమి అత్యంత శీతల పరిస్థితిని ఎదుర్కోకుండా ఈ గ్రీన్ హౌజ్ వాయువులు అడ్డుకుంటాయి. ఫలితంగా రాత్రివేళల్లో జీవరాశి మనుగడ సాగించగల్గుతోంది. అయితే వీటి మోతాదు వాతావరణంలో పెరిగే కొద్ది అనర్థాలు, వైపరీత్యాలే. కర్బన ఉద్గారాలు పెరగడంలో శిలాజ ఇంధనాల (పెట్రోలియం ఉత్పత్తులు)తో నడిచే వాహనాలు, నేల బొగ్గుతో నడిచే విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు వెదజల్లే వాయు కాలుష్యం వంటివి ప్రధానమైనవి. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం ప్రణాళిక, లక్ష్యం నిర్దేశించుకుంది. ఆ ప్రకారం రానున్న రోజుల్లో దేశంలో అపారంగా లభ్యమయ్యే సూర్య కాంతి ఆధారంగా సోలార్ ఎనర్జీని పెంపొందించాలని, అలాగే ఏమాత్రం కాలుష్యాన్ని వెదజల్లని ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించింది. అయితే ఇదంతా పూర్తిస్థాయిలో ఆచరణలోకి రావడానికి చాలా సమయం పడుతుంది. ఈలోగా ప్రకృతికి జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. గ్రీన్ హౌజ్ వాయువులు సముద్ర జలాల ఉష్ణోగ్రతలను పెంచుతున్నాయి. ఫలితంగా సముద్రమట్టం పెరుగుతోంది. సముద్ర జల ప్రవాహాలు (కరెంట్స్)లో మార్పులు చోటుచేసుకుని భీకర తుఫాన్లు, హరికేన్లు ఏర్పడుతున్నాయి.

**విపత్తులను ముందే గుర్తించగలమా?**

ప్రకృతికి ఎదురొడ్డి నిలబడడం భూమ్మీద మనిషికే కాదు ఏ జీవరాశికి కూడా సాధ్యం కాదు. కానీ ప్రకృతి వైపరీత్యాన్ని ముందే పసిగట్టగల్గితే.. దాని బారిన పడి ప్రాణాలు పోకుండా కాపాడుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిశోధన సంస్థలు వాతావరణంలో మార్పులను పసిగట్టి తగిన హెచ్చరికలు జారీ చేస్తుంటాయి. అయితే ప్రకృతిలో సంభవించే అన్ని రకాల వైపరీత్యాలను, వాటి తీవ్రతను ముందుగానే అంచనా వేయడం అన్ని వేళలా సాధ్యం కాదు. ఎందుకంటే వాతావరణం అన్నదే అత్యంత సంక్లిష్టమైన అంశం. సుదీర్ఘ అనుభవం, లోతైన అవగాహన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ భారత వాతావరణ శాఖ ఈ మధ్య కాలంలో చాలా అంశాల్లో ముందుగానే హెచ్చరిస్తోంది. ముఖ్యంగా హీట్ వేవ్ (వేడి గాలులు), తుఫాన్లు, వాటి తీవ్రత విషయంలో వాతావరణ శాఖ అంచనాలు దాదాపుగా నిజమవుతున్నాయి. ఆ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నప్పుడు ప్రాణనష్టాన్ని నివారించగల్గుతున్నాం. అయితే హీట్ వేవ్, తుఫాన్లను అంచనా వేయగల్గినంతగా.. ప్రకృతిలో సంభవించే అన్ని వైపరీత్యాలను పసిగట్టడం, లేదా వాటి తీవ్రతను అంచనా వేయడం సాధ్యం కాదు. ఈ వైపరీత్యాలను అడ్డుకోవాలంటే తక్షణం భూతాపం పెరగకుండా చర్యలు చేపట్టడమే ఏకైక మార్గమని ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిశోధకులు, నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా సమర్థవంతమైన విధానాలను అమలు చేయాలని, తద్వారా గ్రీన్ హౌజ్ వాయువుల స్థాయిని తగిన మోతాదులో ఉంచగల్గితే సమస్య పరిష్కారం అవుతుందని సూచిస్తున్నారు.మరోవైపు విపత్తులను ఎదుర్కొనేందు కు తగిన మెకానిజం, విపత్తు సహాయక వ్యవస్థలను కూడా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఇప్పటికే పెరిగిన భూతాపాన్ని తగ్గించలేము అన్న అపోహలు కూడా సరికాదని, భూమ్మీద మానవ సమూహం మొత్తం సమష్టిగా కాలుష్య ఉద్గారాలను తగ్గిస్తే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చని వెల్లడిస్తున్నారు. భూతాపం పెరుగుదల శాతం 0.18 డిగ్రీల నుంచి 0.25 డిగ్రీలకు పెరిగిందని, అత్యవసరంగా కఠిన చర్యలు చేపట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరవేగంగా శిలాజ ఇంధనాల వాడకాన్ని నిలిపివేసి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను వినియోగించాలని, అదొక్కటే ప్రస్తుతం మానవ సమాజం చేతిలో ఉన్న ఏకైక పరిష్కార మార్గమని విశ్లేషిస్తున్నారు. అప్పటి వరకు ప్రకృతిలో చోటుచేసుకునే తీవ్రమైన వైపరీత్యాలు, విపత్తులను ఎదుర్కోవాల్సిందేనని చెబుతున్నారు.

# రైతాంగాన్ని నిలువున ముంచిన కాంగ్రెస్- కెటిఆర్

హెచ్చరించారు.ఖమ్మం,వరంగల్,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీలలో గత 4 ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలిచిందన్నారు. ఆ జిల్లాల పట్టభద్రులు గెలిపిస్తారని నమ్ముతున్నామని తెలిపారు. విద్యావంతుడు, ఉత్సాహవంతుడు రాకేష్ రెడ్డి నీ కేసిఆర్ బరిలో నిలిపారన్నారు. ఓటర్లకు మా విజ్ఞప్తి.. కాంగ్రెస్ మోసపూరిత హామీలు విన్నారు.. ఐదు నెలల పాలన లో ఎలా దగ్గ చేశారో చూశారన్నారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అన్నారు ఏ మాట నిలబెట్టుకోలేదన్నారు. టెట్ కోసం గతంలో 4వందల ఫీజు ఉంటే.. ఐదు రెట్లు పెంచి రెండు వేలు చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు.. వసతుల కోసం నిబద్ధతతో పని చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఐదు నెలలు కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో చూశారన్నారు. నల్గొండలో ఒక్క మెడికల్ కళాశాల కూడా లేకుండే.. తీసుకువచ్చింది కేసిఆర్ అని గుర్తుచేశారు.సీఎం ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారని, నవ్వాలో ఏడవాలో అర్ధం కావడం లేదన్నారు కెటిఆర్ . ఈ ప్రభుత్వానికి ఐదు నెలల కాలపరిమితి ముగిసిందన్నారు. మరో ఏడు నెలల కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారు? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీసే గొంతుక కావాలి అంటే రాజేష్ రెడ్డి నీ గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బ్లాక్ మెయిలర్.. ఎప్పటికప్పుడు ఎవరిని నిందిస్తాడో తెలియదన్నారు. ఆయన్ను గెలిపిస్తే మరో నయీంగా మారుతాడన్నారు. టీవీ చానెళ్లు అడ్డుపెట్టుకొని బెదిరించే మరో బ్లాక్మెయిల్ ను గెలిపించకూడదన్నారు. చిల్లర రాజకీయాల కోసం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారన్నారు.కేసిఆర్ సమర్ధవంతంగా ప్రభుత్వాన్ని నడిపారన్నారు. రేవంత్ రెడ్డి ముఖం బాగోలేక అద్దం పగలగిట్టుకున్నాట్లు ఉందన్నారు. నిన్న నారాయణ ఖేడ్ లో టీచర్ లా మీద పోలీసులు లాఠీ చార్జి చేస్తున్నారని తెలిపారు. వారు ఎన్నికల్లో పాల్గొన్నందుకు తగిన వేతనం ఇవ్వాలని అడగడం తప్పా? అన్నారు. మూడు లక్షల 89 వేల కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అప్పు అని కేంద్రం చెప్పిందన్నారు. ఏడు లక్షల కోట్లు అని కాంగ్రెస్ ప్రచారం చేసిందన్నారు. అప్పు అనేదే తప్పు అన్నట్లు ప్రచారం చేసిన కాంగ్రెస్ సన్నాసులు ఇప్పుడు అప్పులు ఎందుకు చేస్తున్నారు.'రాహుల్ గాంధీ గారూ!

మీరు చెప్పే ప్రేమను పంచడం అంటే ఇదేనా?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. అచ్చంపేటలో బుధవారం బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడ్డారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్ నేతలపై దాడి చేస్తున్న ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన జత చేశారు. 'నిన్న అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ గూండాల దాడిలో స్థానిక పోలీసుల ప్రేక్షక పాత్ర చూడండి' అంటూ ఆరెస్పీ తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ ఓ ట్వీట్ చేశారు. దీనిని కేటీఆర్ రీట్వీట్ చేశారు.'మీరు చెప్పే 'ప్రేమను పెంచడం' అంటే ఇదేనా రాహుల్ జీ' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రశ్నించారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో కేటీఆర్ ఒక పోస్ట్ పెట్టారు. కాంగ్రెస్ నేతలు అధికార దుర్వినియోగంతో ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఈ దాడులు, దుర్భాషల్లో పోలీసులు కూడా భాగస్వాములు కావడం సిగ్గుచేటని కేటీఆర్ మండిపడ్డారు. దాడికి పాల్పడిన గూండాలపై, ప్రేక్షకపాత్ర వహించిన పోలీసులపై చర్యలు తీసుకోకపోతే తాము మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామంటూ తెలంగాణ డీజీపీ ని టాగ్ చేశారు. తాము కచ్చితంగా న్యాయాన్ని గెలిపించుకుంటామని పేర్కొన్నారు. 'రాహుల్ గాంధీ గారూ! మీరు చెప్పే ప్రేమను పంచడం అంటే ఇదేనా?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. అచ్చంపేటలో బుధవారం బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడ్డారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్ నేతలపై దాడి చేస్తున్న ఘటనకు సంబంధించిన వీడియోను జత చేశారు. 'నిన్న అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ గూండాల దాడిలో స్థానిక పోలీసుల ప్రేక్షక పాత్ర చూడండి' అంటూ ఆరెస్పీ తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ ఓ ట్వీట్ చేశారు. దీనిని కేటీఆర్ రీట్వీట్ చేశారు.కాంగ్రెస్ నేతలు అధికార దుర్వినియోగంతో ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

ఈ దాడులు, దుర్భాషల్లో పోలీసులు కూడా భాగస్వాములు కావడం సిగ్గుచేటని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన గూండాలపై, ప్రేక్షకపాత్ర వహించిన పోలీసులపై చర్యలు తీసుకోకపోతే తాము మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని కేటీఆర్ కూడా తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేశారు. తాము కచ్చితంగా న్యాయాన్ని గెలిపించుకుంటామన్నారు

# కాశీలో మోదీతో తలపడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ నేపథ్యం ఇదే..!

**- కాశీలో మోదీతో తలపడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ నేపథ్యం ఇదే..!**

**- ఆర్ఎస్ఎస్, ఏబీవీపీల నుంచి ఎదిగిన నేత**

**- బీజేపీ టికెట్ ఇవ్వకపోవడంతో ఎస్పీలో చేరిక**

**వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక**



**వారణాసి :** వారణాసి లోక్ సభ నియోజకవర్గం నుంచి వరుసగా మూడోసారి నరేంద్ర మోదీ మంగళవారం నామినేషన్ వేశారు. గత రెండు పర్యాయాలు రికార్డు మెజారిటీతో గెలిచిన ప్రధాని.. మూడోసారి కూడా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నారు. అయితే, గత సార్వత్రిక ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసి ఓటమిపాలైన కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ మరోసారి మోదీతో తలపడుతున్నారు. ఈసారి మోదీని ఓడించితీరాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఆర్ఎస్ఎస్ నుంచి ఎదిగి ఏబీవీపీ నాయకుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అజయ్ రాయ్.. బీజేపీ టికెట్ నిరాకరించడంతో బీఎస్పీలో చేరారు. యూపీ ప్రభుత్వంలో మంత్రిగానూ సేవలందించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన అజయ్ రాయ్.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఉత్తరప్రదేశ్ చీఫ్ గా కొనసాగుతున్నారు. యూపీలో వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రామజన్మభూమి ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర కూడా అజయ్ రాయ్ కి ఉంది. గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అజయ్ రాయ్ ని వారణాసి నుంచి మోదీకి పోటీగా నిలబెట్టింది. తాజాగా మరోమారు ఆయననే బరిలోకి దింపింది.వారణాసిలో 1969 అక్టోబర్ 7 న సురేంద్ర రాయ్, పార్వతీ దేవీ రాయ్ దంపతులకు జన్మించారు. మహాత్మా గాంధీ కాశీ విద్యాపీఠ్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, ఏబీవీపీ కన్వీనర్ గా సేవలందించారు.1996లో బీజేపీ టికెట్ తో కొలస్లా నియోజకవర్గం నుంచి గెలిచి ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2007లో బీజేపీ టికెట్ నిరాకరించడంతో సమాజ్ వాదీ పార్టీలో చేరి 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేశాడు. అయితే, ఆ ఎన్నికల్లో అజయ్ రాయ్ ఓటమి పాలయ్యారు.అదే ఏడాది జరిగిన ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అనంతరం కాంగ్రెస్ లో చేరి 2012 లో పింద్రా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో వారణాసి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఫలితాల్లో నరేంద్ర మోదీ, కేజ్రీవాల్ తర్వాతి స్థానంలో నిలిచారు. 2019లో మరోమారు అక్కడి నుంచే పోటీ చేసి మోదీ చేతిలో ఓటమిపాలయ్యారు. 2013లో కాంగ్రెస్ పార్టీ ఉత్తరప్రదేశ్ చీఫ్ గా అజయ్ రాయ్ నియమితులయ్యారు.




## ప్రధాని మోదీ ఆస్తుల విలువ ఎంతో తెలుసా?

రెట్టింపయ్యింది. 2018-19లో ఈ ఆదాయం 11 లక్షలు కాగా 2022-23లో అది రూ.23.5 లక్షలకు చేరుకుంది. ఇక ప్రధానికి సంప్రదాయక పెట్టుబడి సాధనాలపైనే మక్కువని కూడా ఈ అఫిడవిట్ ద్వారా వెల్లడైంది. రూ.2.85 కోట్లను ఎస్బీఐలో ఎఫ్‌డీ చేశారు. మరో రూ.9.12 లక్షలను నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో పెట్టుబడి పెట్టారు. ప్రభుత్వ పెట్టుబడి పథకమైన ఎన్ఎస్‌సీతో ఏటా 7.7 శాతం వార్షిక వడ్డీ లభిస్తుంది. ఇందులో పెట్టుబడులకు సెక్షన్ 80సీ కింద మినహాయింపులు కూడా ఉన్నాయి. రిస్క్ తక్కువ ఉన్న పెట్టుబడి సాధనంగా దీనికి మదుపర్లలో పాప్యులారిటీ ఉంది. ఎన్ఎస్‌సీ ఒకేసారి ఐదు సంవత్సరాలకు గాను పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. కనీసం మొత్తం రూ.వెయ్యి. 2019 నాటి ఎన్నికల అఫిడవిట్‌లో మోదీ తనకు ఎన్ఎస్‌సీలో రూ.7.61 లక్షలు ఉన్నట్టు పేర్కొన్నారు.

మరో రూ.1.28 కోట్ల ఎఫ్‌డీలు ఉన్నట్టు తెలిపారు. అప్పట్లో రూ.20 వేలు ఎల్ అండ్ టీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్ రూపంలో ఉందని మోదీ పేర్కొన్నారు. కానీ ఈమారు అఫిడవిట్‌లో మాత్రం బాండ్ల ప్రస్తావన లేదు. మునుపటి వలెనే మోదీ తన అపిడవిట్‌లో ఈమెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్‌ను పేర్కొన్నారు. అయితే, ఈ మొబైల్ వాట్సాప్‌కు లింక్ కాకపోవడం గమనార్హం. ట్రూ కాలర్‌లో మాత్రం ఈ నెంబర్‌కు పీఎమ్ నరేంద్ర జీ అన్న పేరు కనిపిస్తోంది.

## ఒక్క మలుపు కూడా లేకుండా 256 కి.మీ. పొడవైన హైవే!

**- ప్రపంచంలోనే అతి పొడవైన నిటారు - రోడ్డుగా సౌదీ అరేబియలోని హైవే 10 సరికొత్త రికార్డు**

**- రబ్ అల్ ఖీ ఎడారిలో నిర్మాణం.. రెండు గంటల్లోనే గమ్యం చేరుకొనే వీలు**

**- ఆస్ట్రేలియాలోని ఐర్ హైవే పేరిట ఉన్న 146 కి.మీ. దూరంపాటు మలుపుల్లేని రికార్డు బ్రేక్**



హైవేలపై కొంత దూరం వరకు మలుపులు లేని ప్రయాణం ఉండటం సాధారణంగా కనిపించే దృశ్యమే. కానీ సౌదీ అరేబియాలో మాత్రం అసాధారణ స్థాయిలో కొన్ని వందల కిలోమీటర్ల దూరంపాటు మలుపులు లేకుండా నిటారుగా ఒక హైవే ఉంది!రబ్ అల్ ఖలీ ఎడారి మీదుగా నిర్మించిన హైవే 10 లో ఏకంగా 256 కిలోమీటర్ల దూరం వరకు ఒక్క మలుపు కూడా లేదట! చమురు, గ్యాస్ నిల్వల నగరమైన హరద్ నుంచి పొరుగునున్న యూఏఈ సరిహద్దు ప్రాంతం అల్ ఓతా వరకు ఉన్న ఈ హైవే పూర్తిగా నిటారుగానే ఉంటుందని అరబ్ న్యూస్ సంస్థ తెలిపింది.ఇప్పటివరకు ఆస్ట్రేలియాలోని ఐర్ హైవే (146 కి.మీ.) పేరిట ఉన్న ప్రపంచంలోనే అతిపొడవైన నిటారు రోడ్డు రికార్డును సౌదీలోని హైవే 10 బద్దలు కొట్టినట్లు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ వెల్లడించింది. దేశ రాజు అబ్దుల్లా కోసం తొలుత దీన్ని ప్రైవేటు రోడ్డుగా ఇలా ప్రత్యేకంగా నిర్మించారట. అయితే ప్రస్తుతం చమురు రవాణాకు దీన్ని వినియోగిస్తున్నారు.

ఈ హైవే నిటారుగా ఉండటమే కాదు.. మొత్తం 256 కి.మీ. మార్గంలో ఎత్తుపల్లాలు కూడా ఉండవని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ వెల్లడించింది. అలాగే ఈ దారిలో ఎక్కడా ఒక్క చెట్టు లేదా కట్టడం కూడా కనిపించదు.దీంతో ఈ రోడ్డుపై వాహనాలు కేవలం 2 గంటల వ్యవధిలోనే 256 కి.మీ. దూరం వరకు దూసుకెళ్లగలవట! అయితే అక్కడక్కడా ఒంటెలు, కంగారూలు మాత్రం ఉన్నట్టుండి రోడ్డు దాటుతుంటాయని.. అందువల్ల వాహనదారులు జాగ్రత్తగా నడపకపోతే ప్రమాదాలు తప్పవని %ఝుఅ-స్రవతీశీబంతీశ్శుఎం.శీతీస్ర% అనే వెబ్ సైట్ హెచ్చరించింది.

## ప్రియాంక గాంధీ కూతురుపై పోస్టు.. కేసు నమోదు చేసిన పోలీసులు

**- మిరయా గాంధీ పేరుమీద రూ.3 వేల కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయంటూ ట్వీట్**

**- జనాలను తప్పుదోవ పట్టించేలా ఉందంటూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదు**

**- ఐపీసీలోని పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసిన హిమాచల్ ప్రదేశ్ పోలీసులు**



కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూతురు మిరయా గాంధీని ఉద్దేశించి ట్వీట్ చేసిన వ్యక్తిపై హిమాచల్ ప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ కార్యకర్త ప్రమోద్ గుప్తా ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు అనూప్ వర్మ అనే నెటిజన్ మిరయా గాంధీకి వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని, ఆమె పేరు మీద రూ.3 వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని ట్వీట్ చేశాడు. దీనిపై కాంగ్రెస్ కార్యకర్తలు మండిపడుతున్నారు. అధారాల్లేకుండా ఇలాంటి వార్తలు ప్రచారం చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని, ట్వీట్ చేసిన అనూప్ వర్మపై చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిరయా గాంధీపై ట్వీట్ చేసిన అనూప్ వర్మ ఐడీని పరిశీలించామని, ఆయన ఐఏఎఫ్ ఫ్లైట్ లెఫ్టినెంట్, డిఫెన్స్ అనలిస్టునని ట్విట్టర్ ఖాతాలో చెప్పుకున్నాడని వివరించారు. అనూప్ వర్మను గుర్తించేందుకు సైబర్ సెల్ సాయం కోరినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం పోస్ట్ చేయడం, ఇతరుల గౌరవాన్ని కించపరిచేలా పోస్టులు పెట్టడం నేరమని చెప్పారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేను హిందూ, ముస్లిం పేరు ఎత్తలేదు.. 'అధిక సంతానం వారు' వ్యాఖ్యలపై ప్రధాని మోదీ వివరణ

తనను ఎంతగా అభిమానించినా వారు ఏది చేయాలో, ఏది చేయకూడదో ఓ నిరంతర ఆలోచనా తరంగం వారిని నిర్దేశిస్తుంది. నా ఇంటి చుట్టుపక్కల ముస్లిం కుటుంబాలే నివసిస్తున్నాయి. ఈద్ పండుగ రోజు మా ఇంట్లో వంట చేసుకొనే వాళ్లం కాదు. ముస్లిం కుటుంబాల ఇళ్ల నుంచే మాకు వంటకాలు వచ్చేవి. నేను అలాంటి ప్రపంచంలో పెరిగా. ఇవాళ్టికీ నా స్నేహితుల్లో చాలా మంది ముస్లింలు ఉన్నారు. కానీ 2002 గోధ్రా అల్లర్ల తర్వాత నా ఇమేజ్ ను చెడగొట్టారు' అని మోదీ చెప్పారు.ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో ముస్లింలు మీకు ఓటు వేస్తారని భావిస్తున్నారా? అనే ప్రశ్నకు మోదీ తనదైన శైలిలో బదులిచ్చారు. దేశ ప్రజలంతా తనకు ఓటు వేస్తారని చెప్పారు. హిందూ ముస్లింలంటూ వేరు చేసి మాట్లాడిన రోజున తాను ప్రజాజీవితంలో కొనసాగే అర్హత కోల్పోతానన్నారు. అందుకే హిందూ, ముస్లిం పేరుతో రాజకీయాలు చేయనని, ఇది తన ప్రతిజ్ఞ అని ప్రధాని తెలిపారు.ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలందరి దగ్గర ఉన్న బంగారం, ఆస్తులను స్వాధీనం చేసుకొని అధిక సంతానం ఉన్న వారికి పంచిపెడుతుందంటూ ప్రధాని మోదీ రాజస్తాన్ లో ఇటీవల చేపట్టిన ఎన్నికల ప్రచార సభలో వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ గెలిస్తే మహిళల మెడలోని మంగళసూత్రం సహా బంగారం అంతా లాక్కుంటుందని ఆరోపించారు. అయితే ముస్లింలను ఉద్దశించే మోదీ ఈ వ్యాఖ్యలు చేశారంటూ విపక్షాలు దుమ్మెత్తిపోశాయి.

# నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

## -విద్యుత్ సరఫరా పునరుద్ధరణ తో హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

### -విద్యుత్ శాఖ స్టేట్ ఇంజనీర్ రవికుమార్




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే15:** తిరుమలాయపాలెం మండల పరిధి లోని గోల్ తండా పాతర్లపాడు ఎస్సీ కాలనీ గోపాయిగూడెం జోగులపాడు ఆయా గ్రామాల్లో మంగళవారం వీసిన ఈదురు పెనుగాలుల తో కూడిన అకాల వర్షం కురవడం తో చాలాచోట్ల భారీ వృక్షాలు,కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి.దీంతో గోపాయిగూడెం పాతర్లపాడు గోల్ తండా గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.బుధవారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవికుమార్ తమ సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకొని విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయడం తో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# త్వరలో పేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు

### -సీఎం రేవంత్ రెడ్డి






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(హైదరాబాద్),మే15:** రేషన్ కార్డు ఉన్నవారికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు.ఇప్పటి వరకు రేషన్ సరుకులుగా బియ్యం,చక్కెర,కొన్ని చోట్ల గోదుమలు ఇస్తున్న సంగతి తెలిసిందే.అయితే వీటితోపాటు మరి కొన్ని సరుకులు అదనంగా ఇస్తామని సీఎం ప్రకటిం చారు. రేషన్ దుకాణాల్లో ఎక్కువ వస్తువులను సబ్సిడీకి పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు ముగియటంతో రాజకీయాలు అయిపోయానని నేటి నుంచి ప్రజాపాలనపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా రైతులు,తాగు నీరు,సాగు నీరు,విద్యార్థులు తదితర అంశాలపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు.రైతు రుణమాఫీపై గతంలో ఇచ్చిన హామీని కచ్చితంగా నిలబెట్టుకుంటామని వెల్లడించారు.ఆగస్టు 15 లోపు రైతులకు ఒకే విడతలో రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు.రైతులు ఆ ధైర్య పడొద్దని ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని వెల్లడించారు. మిల్లర్స్ అక్రమాలు చేస్తామంటే ఉరుకునేది లేదని తాట తీస్తామని హెచ్చరించారు.

తాము చెప్పిన పంటలకు మద్దతు ధర కచ్చితంగా ఇస్తామన్నారు.ఒక కొత్త రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని కార్డులులేని పేదలకు కార్డులు మంజూరు చేస్తామన్నారు.

# జన్మదినం సందర్భంగా మొక్క ను నాటించినా ప్రకృతి వన ప్రేమికుడు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),మే15:** నెక్కొండ మండల కేంద్రంలోని నెక్కొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలోసీనియర్ జర్నలిస్టు మునిగే ప్రభాకర్ జన్మదిన సందర్భంగా ప్రకృతి వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో టెకోమ పూల మొక్కనాటడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు మునిగే ప్రభాకర్ మాట్లాడుతూ..ఇంతటి గొప్ప ఆలోచన కర్త ప్రకృతి వన ప్రేమికుడు డాక్టర్ సమ్మయ్య కు మొదట కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సమాజానికి ఏదో రకంగా సహాయం చేయాలి ఆ సహాయం తిరిగి మనకు ఏదో రకంగా అందుతుంది అటువంటి సందర్భంలోనే ఈ మొక్కను నేను నాటడం జరిగింది నిస్వార్థ సేవకు ప్రతిరూపాలైన మొక్కలు సమస్త జీవకోటికి ఆధారభూతాలని అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## భార్యను చంపిన కేసులో భర్తకు జీవిత ఖైదు



**తొలి అక్షరం/చెన్నారావుపేట,మే15:** చెన్నారావుపేట మండల కేంద్రం లోని అకల్చడా గ్రామ పరిధిలోని లచ్చి నాయక్ తండాకు చెందిన వ్యక్తి గత 2016వ సంవత్సరం లో తన భార్యను అదనపు వరకట్న వేధింపుల కు గురి చేసి కొట్టడంతో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ ఘటన పై మృతురాలి తండ్రి చెన్నారావుపేట మండల కేంద్రంలోని సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాధు చేయగా,మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో కేసుకు సంబంధించిన సరైన సాక్ష్యదారాల తో కోర్టులో సమర్పించడం జరిగింది అయితే. కోర్ట్ ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ట్ సెషన్ జడ్జి జి ప్రేమలత సాక్ష్య దారాలను పరిశీలించి నిందితుడి పై నేర ఆరోపణ రుజువు అవడం చేత నేరస్థుడికి జీవిత ఖైదీ శిక్షను ఖరారు చేసినారు.అని చెన్నారావుపేట మండల ఎస్సైగూడ అరుణ్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# మాట్లాడుకుందాం రండి

### -నాలుగురోజుల పాటు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

### -ఒక్కో రోజు ఒక్కో మండలంలో పర్యటన

### -ఈ నెల 17న ఖమ్మం రూరల్,18న నేలకొండపల్లి

### -ఈ నెల 19న తిరుమలాయపాలెం,20న కూసుమంచి

### -ఆయా మండలాల్లోని ప్రతి గ్రామంలో 20నిమిషాల పాటు సమావేశం




### -ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పొంగులేటి సరికొత్త పంథా

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే15:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు.క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు.తొలి విడతలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. 17న ఖమ్మం రూరల్,18న నేలకొండపల్లి,19న తిరుమలాయపాలెం,20న కూసుమంచి మండలాల్లో ఆయన పర్యటన సాగనుంది.ప్రజల వద్దకే పాలన అనే రీతిలోనే.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజల వద్దకే పాలన అందిస్తామని,ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం లేదని చెబుతూ వస్తోంది.ఇదే తరహాలో మంత్రి పొంగులేటి సైతం తనను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపించిన పాలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజల వద్దకు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నారు. నేరుగా కలిసి వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకుని వీలైతే అక్కడికక్కడే పరిష్కారం చూపేలా ప్రణాళిక రూపొందించుకున్నారు.

**ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాలు:**

పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలు ఉండగా ఒక్కో మండలంలో ముప్పైకి పైగా గ్రామాలున్నాయి. కాగా వాటిలో తొలి విడతలో ప్రతి మండలంలో 15 నుంచి 18 గ్రామాల్లో పర్యటించనున్నారు.ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సైతం స్థానిక ప్రజలతో కలిసి చేసేలా కసరత్తు జరుగుతోంది.ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాల పాటు సమావేశం ఏర్పాటు చేయనున్నారు.ఆ సమావేశంలోనే బాధితుల నుంచి వినతులను స్వీకరించి,సత్వర పరిష్కారం చూపే ప్రయత్నం చేయనున్నారు.

# కేంద్రంలో ఇండియా కూటమిదే విజయం

### : కేంద్రంలో ఇండియా కూటమిదే విజయం

### -మానుకోటలో బలరాం నాయక్ గెలుపు తథ్యం

### -రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

### -ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు

### -కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు





**తొలి అక్షరం/నర్సింహులపేట,మే15:** లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని, అంతేగాక కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పల్ల మాలతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి, పెద్దనాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి దీమా వ్యక్తం చేశారు.బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలతో పాటు,ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.మానుకోట కాంగ్రెస్ ఎంపీ బలరాం నాయక్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు.రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి,రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల పోరాటాలు, విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ.. బీఆర్ఎస్ పార్టీ కుంభకోణాలే లక్ష్యంగా ముందుకు సాగిందన్నారు.ప్రజల సంక్షేమాన్ని మర్చిపోయిందని, దీంతో ఇటీవల ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.మరోవైపు బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ టీంమ్ అని ఆరోపించారు.బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు ప్రజల విశ్వాసం కోల్పోయారని గుర్తుచేశారు.దీంతో ప్రజలు మాత్రం మార్పు కోరుకుంటున్నారని వెల్లడించారు.ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, నర్సింహులపేట మండల ప్రజలకు నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మానుకోట పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి పునాది ఉందని,ఎన్నికలు ఏవైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే జై కొడతారన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను గాలికి వదిలేసి బీఆర్ఎస్ కుటుంబ పాలన సాగించడాన్ని గమనించిన ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసింది ఏమి లేదని ప్రజలు గ్రహించారని తెలిపారు. తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తంగా అమలుకు రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు.ఏబూత్లో చూసినా కాంగ్రెస్ ప్రభంజనం కనిపిస్తుందన్నారు. బలరాం నాయక్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జోరుగా సాగుతున్న బియ్యం అక్రమ వ్యాపారం

### -రేషన్‌డీలర్లు,వ్యాపారస్థుల కుమ్మక్కు

### -తనిఖీలు జరిగినప్పుడే అధికారుల హడావిడి

### ప్రజల నుంచి రూ.10,12లకు కొనుగోలు

### -బ్లాక్ మార్కెట్ లో రూ.15 నుంచి రూ.20 అమ్మకం



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే15:** నర్సింహులపేట మండల కేంద్రంలో అక్రమ రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది.రేషన్ మాఫియా ఆగడాలకు అడ్డూ, అదుపూ లేకుండా పోయింది.మండల పరిధిలో కొందరు బడా నాయకుల అండదండలతో రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొందరు రేషన్ డీలర్లతో అక్రమార్కులకు కుమ్మక్కై అక్రమార్జనకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారు.ఎవ్వరికీ తెలియకుండా అడ్డదారిలో అడ్డగోలుగా రేషన్ బియ్యాన్ని తరలిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారని సమాచారం.ఇందులో భాగంగా ప్రజల నుంచి రూ.10-12 రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి వాటిని తిరిగి రూ.15 నుంచి 20 వరకు రైస్ మిల్లులకు,పౌల్ట్రీలకు వేకువ జామున,అర్థరాత్రి సమయాల్లో వాహనాల్లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అప్పుడప్పుడు పోలీసుల కంట్లో పడుతూ కేసుల పాలైనా తిరిగి అదే దందాను వారు కొనసాగించడం పరిపాటిగా మారింది.అడిగేవారు లేకపోవడంతో అక్రమ రేషన్ దందా వ్యాపారులు ఆడిందే ఆట..పాటిందే పాటగా మారుతోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు రేషన్ బియ్యాన్ని సేకరించి బ్లాక్ మార్కెట్ లో అమ్ముతున్న అక్రమార్కులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# తడిచిన వరి ధాన్యాన్ని తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర అందజేయాలి

### -ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం

### -మంగళ పెళ్ళి శ్రీనివాస్ తొర్రూర్ జెడ్పిటిసి%డ మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే15:** అకాల వర్షం కారణంగా వేలాది క్వింటాళ్ల వరి ధాన్యం తడిచి ముద్దైంది సమయానికి కాంటా పెట్టక, మిల్లులకు తరలించుటకు లారీలు,డీసీఎం లు ఏర్పాటు చేయక రోజుల తరబడి ఇబ్బంది పడుతున్నారు.మద్దతు ధర 500 రూపాయలు ఇస్తామని మోసం చేసిన ప్రభుత్వం కనీసం రైతు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు కుప్పలుగా రాసులుపోసుకొని ఇబ్బంది పడుతున్నారు.అధికారులు,ఎమ్మెల్యేలు స్పందించకపోవడం దురదృష్టకరం,కళ్ళల్లో ఒత్తులు పెట్టుకొని ఆరు కాలం పండించుకున్న పంట కండ్ల ముందే తడిసి ముద్దయి అమ్ముకోలేక అవస్థలు పడుతు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు, ఇప్పటికైనా మార్కెటింగ్ శాఖ అధికారులు , జిల్లా యంత్రాలను స్పందించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నా.రైతుకు అన్ని విధాల ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతుల ముందు ద్రోహిగా నిలబడింది.రోజుకో పూటకో మాట మాట్లాడుతూ ముసలి కన్నీరు కారుస్తూ నాటకాలు ఆడుతుంది.

రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రైతులు పైన బుద్ధి చెప్తారు.

## కోటి మంది ఓటింగ్‌కు పోలింగ్‌కు దూరం..

## నమోదైన పోలింగ్ శాతం ఎంతంటే.?



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫైనల్ ఓటింగ్ శాతాన్ని ప్రకటించింది ఎలక్షన్ కమిషన్. గత ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో మూడు శాతం అధికంగా పోలింగ్ నమోదయింది. ఎక్కడ ఎలాంటి ఘటనలు లేకపోవడంతో ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్లు తెలిపింది ఈసీ. అత్యధికంగా భువనగిరి అత్యల్పంగా హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో పోలింగ్ శాతం నమోదు అయినట్లు ప్రకటించింది ఎలక్షన్ కమిషన్.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫైనల్ ఓటింగ్ శాతాన్ని ప్రకటించింది ఎలక్షన్ కమిషన్. గత ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో మూడు శాతం అధికంగా పోలింగ్ నమోదయింది. ఎక్కడ ఎలాంటి ఘటనలు లేకపోవడంతో ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్లు తెలిపింది ఈసీ. అత్యధికంగా భువనగిరి అత్యల్పంగా హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో పోలింగ్ శాతం నమోదు అయినట్లు ప్రకటించింది ఎలక్షన్ కమిషన్.తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో భారీ సంఖ్యలో ఓటింగ్ శాతం నమోదు అయింది. ఎన్నికల సరళి పై పూర్తిస్థాయి కసరత్తు చేసిన ఎలక్షన్ కమిషన్ తుది ఓటింగ్ శాతాన్ని ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్ సభ స్థానాలకుగాను 65.67% నమోదయింది అయితే 2019 లోక్ సభ ఎన్నికలతో పోలిస్తే మూడు శాతం అధికంగా నమోదు అయినట్లు ప్రకటించింది ఎలక్షన్ కమిషన్. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు కోట్ల 32 లక్షల 16 వేల మంది ఓటర్లు ఉంటే.. ఎన్నికల్లో రెండు కోట్ల 20 లక్షల 24 వేల మంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ ఓటింగ్ శాతమే 66.3 గా నమోదు అయిందని పేర్కొన్నారు.

రెండు కోట్ల 20 లక్షల 24 వేల ఓటర్లలో రెండు కోట్ల 18 లక్షల 14 వేల మంది 35వేల పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మిగిలిన రెండు లక్షల పదివేల మంది పోస్టల్ బ్యాలెట్ హోం వోటింగ్ ద్వారా వినియోగించుకున్నారని వివరించింది. ఈ రెండు లక్షల పదివేల మందిలో 1,89,000 మంది ఓటర్లు ప్రభుత్వ ఉద్యోగులు కాగా, 21,680 మంది వృద్ధులు హోమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు ఎన్నికల అధికారులు. అత్యధికంగా భువనగిరి పార్లమెంటు స్థానంలో 76.78 శాతం నమోదు కాగా అత్యల్పంగా హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో 48.48 నమోదు అయింది.

ఆదిలాబాద్ 74.03 శాతం, పెద్దపల్లి 67.87, కరీంనగర్ 72.54 శాతం పోలింగ్.. నిజామాబాద్ 71.92, జహీరాబాద్ 74.63, మెదక్ 75.09 శాతం పోలింగ్.. మల్కాజ్‌గిరి 50.78, సికింద్రాబాద్ 49.04, శాతం పోలింగ్.. చేవెళ్ల 56.50, మహబూబ్‌నగర్ 72.43, నాగర్‌కర్నూల్ 69.46 శాతం పోలింగ్.. నల్గొండ 74.02, వరంగల్ 68.86 శాతం పోలింగ్.. మహబూబాబాద్ 71.85, ఖమ్మం 76.09 శాతం పోలింగ్ నమోదు అయినట్లు లెక్కలు విడుదల చేసింది ఎలక్షన్ కమిషన్.ఇక రికార్డు స్థాయిలో మెదక్ పార్లమెంట్ లోని నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో 84.25 ఓటింగ్ శాతం నమోదు కాగా, అత్యల్పంగా హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని మలక్పేట్ అసెంబ్లీ సెగ్మెంట్లో 42. 76 శాతం నమోదు అయింది. ఏ విధంగా మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్లో 3,85,149 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, అత్యల్పంగా మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్లో 1,05,383 మంది ఓటర్లు మాత్రమే ఇళ్లలోంచి బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మొత్తం రాష్ట్రవ్యాప్తంగా మూడు కోట్ల 32 లక్షల మంది ఓటర్లు ఉంటే ఈ ఎన్నికలకు దూరంగా ఒక కోటి 11 లక్షల 91 వేల మంది ఓటర్లు ఉన్నారు. కోటి 12 లక్షల మంది పోలింగ్‌కు దూరంగా ఉన్నా గతంతో పోల్చితే మూడు శాతం పోలింగ్ పెరిగిందన్నారు ఎన్నికల అధికారులు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైనటువంటి ఎండలు ఇతర సమస్యలు ఉన్నప్పటికీ ఉద్యోగులు పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కిందన్నారు సిఈఓ వికాస్ రాజ్. అదేవిధంగా 34 లొకేషన్స్‌లలో 44 స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాలు ఉన్నట్లు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తామని మరోసారి గుర్తు చేశారు.

## స్టూడెంట్ కోసం యూనివర్సిటీ బంపర్ ఆఫర్హాస్టల్స్ కి నో సమ్మర్ హాలిడేస్ హాస్టల్ మెస్ ఓపెన్



విద్యార్థుల సౌకర్యార్థం యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ వేసవి సెలవుల కాలంలో యూనివర్సిటీ హాస్టల్‌లు పనిచేస్తాయని ప్రకటించింది. ఈ నిర్ణయం క్యాంపస్‌లో తిరిగి ఉండాలనుకునే విద్యార్థులకు వసతి కల్పించడానికి ఉద్దేశించబడింది. వారి పరీక్ష ప్రిపరేషన్ కి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండాలని విద్యార్థులు ఈ సమ్మర్ హాలిడేస్ లో హాస్టల్ లోనే ఉండవచ్చునని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఓ ప్రకటన జారీ చేశారు.వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం యూనివర్సిటీ హాస్టళ్లు తెరిచే ఉంటాయని యూనివర్సిటీ రిజిస్టర్ తెలిపారు. యూనివర్సిటీలో కరెంటు, నీటి కొరత ఉన్న కారణంగా హాస్టల్స్ కి హాలిడేస్ ప్రకటిస్తున్నట్టుగా , దానికి యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళన చేస్తున్నట్టు వార్తలు చక్కర్లు కొట్టాయి. దీంతో ఈ అంశం రాజకీయ మలుపు తిరిగింది. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో కరెంటు, నీటి కొరత ఏర్పడిందని , ఇందుకు ప్రభుత్వ వైఫల్యమే కారణం అంటూ ప్రతిపక్షం ఆరోపణలకు దిగింది. దీంతో ఆరోపణలను ఖండిస్తూ, ప్రతిపక్షం ఆరోపణలపై అధికార కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. గత సమ్మర్ సీజన్లో కూడా మీరు ఇలాగే సెలవులు ప్రకటించారని వాస్తవానికి, ఇప్పుడు యూనివర్సిటీలో ఎటువంటి నీటి కొరత, కరెంటు కొరత లేదని ఏకంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాలిడేస్ ప్రకటించిన 2013 లెటర్ ని ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ అకౌంట్లో పోస్ట్ చేశారు. దీంతో యూనివర్సిటీలో విద్యార్థులురెండు టీంలుగా విడిపోయి అధికార ప్రతిపక్ష పార్టీలకు మద్దతుగా ఏర్పాడ్డారు.రేవంత్ సర్కార్ ఈ విషయంపై దృష్టి సారించి విచారణ జరిపింది. యూనివర్సిటీలో ఎటువంటి నీటి సమస్య విద్యుత్ సమస్య లేదని నిర్ధారించింది. వేసవి సెలవుల కోసమని 15 రోజులు యూనివర్సిటీ మెస్ కి ప్రకటన విడుదల చేసింది. ఇదే విషయంపై యూనివర్సిటీ రిజిస్టర్ కూడా ఒక ప్రకటన చేశారు.స్టాండర్డ్ అకడమిక్ క్యాలెండర్‌లో భాగంగా 2024 మే 1 నుండి 31 మే 2024 వరకు వేసవి సెలవుల కాలం ప్రారంభమవుతుందని విశ్వవిద్యాలయం ప్రకటించింది. సాధారణంగా , ఈ కాలం విద్యార్థులు తాత్కాలికంగా విశ్వవిద్యాలయ హాస్టళ్లను ఖాళీ చేసి వెళ్ళిపోతారు. తమ కుటుంబాలతో నాణ్యమైన సమయాన్ని వెచ్చించే లేదా వివిధ పాఠ్యేతర కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళుతుంటారు. ఈ సమయంలో క్యాంపస్ లో చిన్న చిన్న మరమ్మతులు చేయడానికి ఇతర మెయింటనెన్స్ పనులకు విశ్వవిద్యాలయ పరిపాలనకు సులభంగా ఉంటుంది.అయితే, ఈసారి మాత్రం విద్యార్థి సంఘం విభిన్న విద్యా అవసరాలను పరిగణలోకి తీసుకొని, యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ మరో నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు వేసవి సెలవులను వివిధ పోటీ పరీక్షలను లక్ష్యంగా చేసుకుని ఇంటెన్సివ్ ప్రిపరేషన్ కోసం హాస్టల్ ని, మెస్ ని ఓపెన్ చేసి ఉంచాలని కోరారు. వారి అభ్యర్థన ప్రాముఖ్యతను, వారి విద్యా విషయాల పట్ల నిబద్ధతను గుర్తించి, విశ్వవిద్యాలయ పరిపాలన పరిస్థితిని క్షుణ్ణంగా సమీక్షించింది యూనివర్సిటీ.విద్యార్థుల సౌకర్యార్థం యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ వేసవి సెలవుల కాలంలో యూనివర్సిటీ హాస్టల్‌లు పనిచేస్తాయని ప్రకటించింది. ఈ నిర్ణయం క్యాంపస్‌లో తిరిగి ఉండాలనుకునే విద్యార్థులకు వసతి కల్పించడానికి ఉద

# యాదాద్రి పవర్ ప్లాంట్ ట్రైల్ రన్ సక్సెస్

భువనగిరి %-% గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో చారిత్రక ఘటం ప్రారంభమైంది. పవర్ ప్లాంట్‌లో అధికారులు నేడు ట్రయల్ రన్ నిర్వహించారు. చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో రెండు యూనిట్లలో ఫేజ్ -1 కింద టీఎస్ జెన్కో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించి విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేసింది. త్వరలో దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు.ఈ ఏడాది డిసెంబర్‌లోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ఇందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలరల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయును విడుదల చేశారు. ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేసినట్లు జెన్కో అధికారులు చెబుతున్నారు. ఈ ట్రయల్ రన్ లో టీఎస్ జెన్కో సిఎండి రిజ్వి పాల్గొన్నారు.%ఇది ఇలా ఉంటే, నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. ఒక్కో యూనిట్‌లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు ఎక్కువ కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది.యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటి)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. దీంతో ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనలను కేంద్రానికి పంపారు. వీటిని పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది.దీంతో పవర్ ప్లాంట్ పనులను జన్‌కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి తరలించేందుకు 22 కిలోమీటర్ల మేర చేపట్టిన పైపు లైన్ పనులు, రిజర్వాయర్ నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గును దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి




యాదాద్రి థర్మల్ ప్లాంట్ వరకు 8.5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ కూడా నిర్మిస్తున్నారు. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో చారిత్రక ఘటం ప్రారంభమైంది. పవర్ ప్లాంట్‌లో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో రెండు యూనిట్లలో ఫేజ్ -1 కింద టీఎస్ జెన్కో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించి విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేసింది. త్వరలో దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ ) నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. ఒక్కో యూనిట్‌లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు ఎక్కువ కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది.యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటి)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. దీంతో ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనలను కేంద్రానికి పంపారు. వీటిని పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది.దీంతో పవర్ ప్లాంట్ పనులను జన్‌కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి తరలించేందుకు 22 కిలోమీటర్ల మేర చేపట్టిన పైపు లైన్ పనులు, రిజర్వాయర్ నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గును దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి యాదాద్రి థర్మల్ ప్లాంట్ వరకు 8.5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ కూడా నిర్మిస్తున్నారు. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ఇందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలరల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయును విడుదల చేశారు. ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేసినట్లు జెన్కో అధికారులు చెబుతున్నారు.

# ఈ నగరం కిందంతా భూగర్భ సొరంగాలే.. మరి వాటిపై భారీ భవనాలు ఎలా కడుతున్నారు?

న్యూజీలాండ్‌లోని అతిపెద్ద నగరం ఆక్లాండ్. దీని కింద లావా సొరంగాల నెట్‌వర్క్ విస్తరించి ఉంది.సెంట్రల్ ఆక్లాండ్ మైదానంలో హెచ్చరిక బోర్డులు ఉన్నాయి. 70,000 ఏళ్ల కిందట ఏర్పడిన లావా సొరంగానికి అక్కడ మార్గం ఉన్నట్లు ఆ బోర్డు సూచిస్తోంది. ఆక్లాండ్ నగరం కింద విస్తరించి ఉన్న వందల లావా సొరంగాలలో ఇదొకటి. అంతకుముందు ఎవరూ గుర్తించని సొరంగాలు బయటపడటంతో అవి ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియజేసే ఒక మ్యాపింగ్ ప్రాజెక్టును చేపట్టింది న్యూజీలాండ్ ప్రభుత్వం.“క్రియాశీల అగ్నిపర్వతాలు అధికంగా ఉండే ఒక మైదానం మీద ఆక్లాండ్ నగరాన్ని నిర్మించారు. ఇది చాలా ప్రత్యేక , ఇలాంటిది ఎక్కడా లేదు” అని ఆక్లాండ్ కౌన్సిల్ జియోహెరిటేజ్, నేచరల్ ఫీచర్స్ ఎక్స్‌పర్ట్ కేట్ లెవీస్ చెప్పారు.అందుకే, విస్ఫోటనాల తర్వాత ఏర్పడిన సొరంగాలను గుర్తించి, వాటిని సంరక్షించడం అత్యంత కీలకమని, సవాలుతో కూడుకున్న విషయమని అన్నారు.ఈ సొరంగాల్లో మనం తెలుసుకోవాల్సిన అనేక అంశాలు ఉంటాయని ఆమె అన్నారు.

మేం నిల్చున్న సొరంగం 70 వేల ఏళ్ల కిందట ఏర్పడింది. దానిమీద అనేక రాళ్లు ఉన్నాయి. మధ్య మధ్యలో మట్టి, ఫెర్న్ మొక్కలు కనిపిస్తున్నాయి.నగరంలోని ఈ సొరంగాలన్నీ గత 2 లక్షల ఏళ్లుగా తరచూ విస్ఫోటనం చెందుతూ వస్తున్న అగ్ని పర్వతాల వల్ల ఏర్పడినవే. ఇందులో తాజాగా ఏర్పడింది రంగిటొటో అగ్నిపర్వతం పేలుడు వల్ల ఏర్పడింది. ఆక్లాండ్‌లో గత 550 సంవత్సరాలలో రెండుసార్లు పేలిన ఒకే ఒక్క పర్వతం ఇది.“లావా సొరంగాలనేవి ఖాళీ లావా గొట్టాలు. కరుగుతున్న లావా భూమిలోపల ప్రవహించినప్పుడు ఇవి ఏర్పడుతుంటాయి” అని కాలిఫోర్నియాలోని మోంటెరే బే అక్వేరియం రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వోల్కనోలజిస్ట్ డేవిడ్ క్లాగ్ తెలిపారు.శక్తిమంతమైన విస్ఫోటనాల సమయంలో మోల్టెన్ రాక్ భూమిపైకి వస్తుంది. అది చల్లబడటానికి ముందు, కిందకి కదులుతూ క్రస్ట్ ఏర్పడుతుంది.చాలా వరకు లావా ప్రవాహాల్లో సొరంగాలు ఏర్పడతాయి. చాలా వరకు ఈ లావాలు ద్రవ రూపంలో ఉండి, వేగంగా ప్రవహిస్తాయని క్లాగ్ చెప్పారు.కాదు. లక్షల ఏళ్లుగా వీటికి ఎంతో ప్రాధాన్యత కూడా ఉంది.

ఆక్లాండ్‌లో ఉన్న పొడవైన లావా సొరంగం 290 మీటర్లు ఉంది. ఉత్తర అమెరికాలోని హవాయి, కాలిఫోర్నియా, న్యూమెక్సికో, అరిజోనా, ఒరెగాన్ వంటి ప్రాంతాలలో ఇలాంటి సొరంగాలు కనిపిస్తాయి.ఇడాహోలో ఉన్న బాబ్‌కాట్ కేవ్‌లోని ఈ సొరంగాలను స్థానిక అమెరికన్లు అవసరమైన సమయాల్లో ఫ్రిడ్జ్‌గా ఉపయోగించుకునేవారు. జంతువులను వేటాడి జీవించే రోజుల్లో అడవి దున్న మాంసాన్ని దానిలో దాచిపెట్టుకునే వారు.న్యూజీలాండ్ మావోరి తెగ పూర్వీకులు ఆక్లాండ్ సొరంగాలను పవిత్రమైనవిగా భావించే వారు. చనిపోయిన వారికి అంత్యక్రియలు నిర్వహించే ప్రాంతాలుగా కూడా వాడేవారు. అయితే, కొత్త వ్యక్తులు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు వీటిని సరిగా గౌరవించేవారు కాదని



స్థానిక మావోరి తెగ వారసత్వ అభ్యాసకుడు మాల్కోమ్ పాటర్సన్ తెలిపారు. ఈయన ఆక్లాండ్ ప్రాంతానికి చెందినవారు.

ఈ సొరంగాల కింద 1940ల్లో రహస్యంగా నడిపిన కమ్యూనిస్ట్ ప్రింటింగ్ ప్రెస్‌ను కూడా గుర్తించారు.ప్రపంచ ఆక్టోపస్ దినం: చేతిలో చేయివేస్తే చాలు పిల్లలు పుట్టేస్తాయి.. ఆక్టోపస్‌ల గురించి జాక్సన్ ఇన్‌గోల్డ్, కేట్ లెవిస్ఫొటో సోర్స్,%జనా=రాయిజు ఙ్యూచీ %ఫొటో క్యాప్షన్,జాక్సన్ ఇన్‌గోల్డ్, కేట్ లెవిస్ఇక్కడ సొరంగాలను గుర్తించి, తవ్వుతున్న సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే బాధ్యతను లెవీస్ టీమ్‌కు అప్పజెప్పారు.ప్రైవేట్ భూముల్లో గుర్తించిన సొరంగాలను ఎలా మెయింటెయిన్ చేయాలి? అనేది వీరి ముందున్న సవాలు. నగరంలో 90 శాతం భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే ఉంది.అనుకోకుండా బయటపడ్డ సొరంగాల, వస్తువుల కోసం “యాక్సిడెంటల్ డిస్కవరీ రూల్” అనేది ఒకటి ఉంది. సమాధుల్లో మనుషుల అస్థిపంజరాలను లేదా ప్రమాదకర వ్యర్థాలను లేదా పురావస్తు ప్రాంతాన్ని కనుగొంటే అనుసరించే ప్రక్రియనే ఇక్కడ వీటికి కూడా చేపట్టాల్సి ఉంటుంది. వారు వెంటనే ఆ పనిని నిలిపివేసి, ఆ ప్రాంతాన్ని సంరక్షించాల్సి ఉంటుంది.నగరవ్యాప్తంగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టడంతో, ఎవరైనా సొరంగాన్ని తవ్వడం మొదలుపెట్టిన వెంటనే తమకు ఒక ఫోన్ వస్తుందని లెవిస్ టీమ్ చెబుతోంది. లెవిస్, ఆమె బృంద సభ్యులు ఈ సొరంగాల పరిమాణాన్ని, లక్షణాలను అంచనావేస్తున్నారు.“మేం సొరంగం లోపలంతా చూసి, కాంట్రాక్టర్లతో, భూయజమానులతో కలిసి ఏం చేయాలన్నదానిపై చర్చిస్తాం. ప్రాజెక్టును డెవలప్ చేస్తూ ఇది దెబ్బతినకుండా ఎలా చూడగలం అన్నది పరిశీలిస్తాం. ఇందుకోసం చాలా కసరత్తు ఉంటుంది.” అని అన్నారు.ప్రైవేట్ యజమానులకు తమ ఇళ్ల కింద పురావస్తు అవశేషాలు దొరకడం పెద్ద తలనొప్పిగా మారింది. ఈ బాధంతా పడలేక వాళ్లు ఎవరి తెలియకుండా దాచి పెడుతున్నారు. విషయం తెలిసి పెద్ద ఎత్తున పర్యాటకులు వాటిని చూడటానికి రావడం వారికి నచ్చడం లేదు.మ్యాపింగ్ ప్రాజెక్టు ప్రకటించినప్పటి నుంచి ప్రజల్లో ఆసక్తి పెరుగుతుండటంతో ఈ సొరంగాలున్న ప్రాంతాల పేర్లను ప్రకటించడం లేదు.పేర్లు బయటపెడితే భూముల విలువ తగ్గుతుందని కొందరు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఎవరైనా తమ భూమి కింద ఈ సొరంగాలను గుర్తిస్తే, దాన్ని బేస్‌మెంట్‌లాగా మార్చేయడం లేదా స్విమ్మింగ్ పూల్ చేయడమో చేస్తున్నారని లెవిస్ చెప్పారు.సొరంగాన్ని గుర్తించడం కూడా ప్రమాదకరం. కొన్నిసార్లు తవ్వకాలు జరిపే యంత్రాలు ఆ సొరంగాలలో కూరుకుపోతున్న సందర్భాలు కూడా ఉంటున్నాయి.

ఫొటో క్యాప్షన్,యూరోపియన్లు రాకముందు కొన్ని సొరంగాలను శ్మశాన వాటికలుగా వాడిన స్థానిక మావోరి తెగ“మా దగ్గర హౌసింగ్ సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయి. వీటిని పెంచుకోవాలి.” అని మ్యాపింగ్ ప్రాజెక్టుపై పనిచేస్తున్న ఆక్లాండ్ యూనివర్సిటీలో మాస్టర్స్ స్టూడెంట్ జాక్సన్ ఇన్‌గోల్డ్ తెలిపారు.

“ కన్‌స్ట్రక్షన్ కొనసాగితే మరిన్ని భవనాలు వస్తాయి. అందుకోసం తవ్వకాలు జరపాలి. అప్పుడు మరిన్ని సొరంగాలు బయటపడే అవకాశం ఉంటుంది.” అని అన్నారు.

వీటివల్ల నిర్మాణ కార్మికులకు పెద్ద ప్రమాదం లేకపోవచ్చు. కానీ, సొరంగాలపై ఇలాంటి నిర్మాణాలు చేపట్టడం ప్రమాదకరమే.” అన్నారు జాక్సన్.“మనుషులు సృష్టించే సమస్యలతో పాటు, భౌగోళిక పరంగా కూడా సమస్యలున్నాయి. ఏ సమయంలోనైనా ఆక్లాండ్ ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది” అని లెవిస్ చెప్పారు.

భవిష్యత్‌లో ఈ ప్రకృతి వైపరీత్యాలను నిర్మూలించేందుకు, నిరంతర పర్యవేక్షణ, అగ్నిపర్వతాల పేలుళ్లకు అవకాశాలను గుర్తించేందుకు డేవోరా (డిటర్‌మైనింగ్ వాల్కానిక్ రిస్క్ ఇన్ ఆక్లాండ్.) ఒక ప్రణాళికను రూపొందించింది. దీనికి ఎర్త్‌క్వేక్ కమిషన్, ఆక్లాండ్ కౌన్సిల్ ) ఇందుకు నిధులు సమకూరుస్తుంది.తర్వాత విస్ఫోటనం ఎప్పుడు వస్తుందో స్పష్టంగా తెలియదు. ఆక్లాండ్‌లోని పలు ప్రాంతాల్లో ఏడు భిన్నమైన పరిస్థితులను వివరించింది.

“ఒకవేళ అక్కడ విస్ఫోటనం ఏర్పడితే, అదెలా ఉండబోతుంది? అది ఎటు దారి తీస్తుంది, ప్రజలను తరలించడంలో సమస్యలేంటి, మౌలిక సదుపాయలు ఎలా ఉన్నాయి? వంటి అన్ని విషయాలతో డేవోరా దీన్ని రూపొందించింది.ఆక్లాండ్‌లో లావా సొరంగాలకు చెందిన డేటా బేస్‌ను తొలిసారి రూపొందించడం నగరాన్ని సురక్షితంగా ఉంచేందుకు ఇదొక అవకాశం అవుతుందని చాలామంది భావిస్తున్నారు. భవిష్యత్ ప్రమాదాల నుంచి బయటపడేందుకు ఉపయోగపడనుంది.లావా ఎలా ప్రయాణిస్తుందనే దానిపై మరింత తెలుసుకునేందుకు గత లావా ప్రవాహాలను పరిశీలించడం సాయపడుతుందని ఇన్‌గోల్డ్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఇతర అగ్నిపర్వత ప్రాంతాలకు కూడా తాము రూపొందించిన బ్లూప్రింట్ ఉపయోగపడుతుండొచ్చని ఇన్‌గోల్డ్ ఆశిస్తున్నారు.

# అలాంటి మూలసిద్ధాంతంతో పనిచేసే తొలి ప్రధాని మోదీయే: జైరామ్ రమేశ్ విమర్శలు

**మోదీ ప్రచార కార్యక్రమం ఆసాంతం హిందు-ముస్లిం చుట్టే తిరుగుతుందని విమర్శ**

**హిందూ-ముస్లిం రాజకీయాలు చేయదలుచుకుంటే ప్రజాజీవితంలో కొనసాగేందుకు పనికిరారని వ్యాఖ్య**

**అసత్యమేవ జయతే అనే మూలసిద్ధాంతంతో పనిచేసే తొలి ప్రధాని మోదీయేనని ఎద్దేవా**

%ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ నేత జైరామ్ రమేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నరేంద్ర మోదీ ప్రచార కార్యక్రమం ఆసాంతం హిందు-ముస్లిం చుట్టే తిరుగుతుందని విమర్శించారు. ఝూరండ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని కేవలం హిందూ-ముస్లిం రాజకీయాలు చేయదలుచుకుంటే ఆయన ప్రజాజీవితంలో కొనసాగేందుకు పనికిరారని వ్యాఖ్యానించారు.మన జాతీయ చిహ్నం కింద సత్యమేవ జయతే అని రాసి ఉంటుందని... ప్రధాని మాత్రం పొరపాటున కూడా నిజాలు మాట్లాడరని విమర్శించారు. అసత్యమేవ జయతే అనే మూలసిద్ధాంతంతో పనిచేసే తొలి ప్రధాని మోదీయేనని మండిపడ్డారు. అసత్యాలతో పాలన సాగించే మోదీ ఓ బ్లఫ్ మాస్టర్ అని తీవ్ర విమర్శలు గుప్పించారు.

## ఎడిటోరియల్

# ఘోర వైఫల్యం

అంధ విశ్వాసాలపై అలుపెరగని పోరాటం చేసిన సుప్రసిద్ధ హేతువాది డాక్టర్ నరేంద్ర దబోల్కర్ హత్య కేసులో పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదు. ఆ అంధ విశ్వాసాలతోనే అందలాలెక్కుతున్న నేతల ఒత్తిళ్లే ఈ కేసులో అసలు సూత్రధారులను తప్పించాయి. దబోల్కర్‌ను కాల్చి చంపిన సనాతన సంస్థకు చెందిన ఇద్దరికీ పుణె ప్రత్యేక కోర్టు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించింది. తొలుత మహారాష్ట్ర పోలీసులు, ఆ తరువాత కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) పదేళ్లకుపైగా సాగదీసి ఆధారాలు సేకరించని అసమర్థత వల్లే ప్రధాన నిందితుడు వీరేంద్ర తవాడేతోపాటు సంజీవ్ పునలేకర్, విక్రమ్ భవే విడుదలయ్యారు. ఈ ముగ్గురి పాత్ర లేకపోవడం వల్ల విడుదల చేయడం లేదని, వారిపై అభియోగాలను నిరూపించడంలో మహారాష్ట్ర పోలీసులు, సిబిఐ వైఫల్యం వల్లే నిర్దోషులుగా విడుదల చేస్తున్నామని న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు దర్యాప్తు సంస్థల లోపాలను కళ్లకు కడుతున్నాయి.

రాజ్యాంగంలో నిర్దేశించినట్లు శాస్త్రీయ, హేతువాద దృక్పథాన్ని ప్రచారం చేస్తూ, భిన్నత్వంలో ఏకత్వం ప్రాధాన్యతను చాటిచెప్పి, ప్రజల్లో ఐక్యత సాధించేందుకు డాక్టర్ దబోల్కర్ విశేష కృషి చేశారు. 2005 మహారాష్ట్ర మూఢ నమ్మకాల నిరోధక బిల్లు రూపుదిద్దుకోవడంలో కీలక పాత్ర పోషించారు. మూఢ నమ్మకాలపై డ్రాఫ్ట్ తయారు చేసి ఇచ్చినా అసెంబ్లీలో ఎందుకు చర్చించడం లేదని పాలక పక్షాలను నిలదీశారు. తాను రూపొందించిన బిల్లుపై చర్చించి ఆమోదించాలని ఒత్తిడి చేశారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు అనేక సమావేశాలు నిర్వహించారు. తమకు అభ్యంతరాలున్నాయంటూ బిజెపి, శివసేనతోపాటు పలు మితవాద సంస్థలు తీవ్రంగా వ్యతిరేకించినా ఆయన ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. మూఢనమ్మకాలపై పోరాడుతున్న తనను హత్య చేసేందుకు మితవాద సంస్థలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన స్వయంగా చెప్పినా రక్షణ కల్పించడంలో అప్పటి రాష్ట్రప్రభుత్వ విఫలమైంది. సైద్ధాంతిక విరోధులను హత్య చేయడానికి ప్రణాళికలు రూపొందించిన సనాతన సంస్థ సభ్యులిద్దరు 2013 ఆగస్టులో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఆయనను దారుణంగా కాల్చి చంపారు. దబోల్కర్ హత్య జరిగిన మరునాడే ఆయన రూపొందించిన ముసాయిదా బిల్లుకు క్యాబినెట్, అసెంబ్లీ ఆమోదం తెలిపాయి. ఇది రాష్ట్రపతి ఆమోదం పొందడం, చట్టం రూపం దాల్చడం ఇప్పటివరకూ జరగకపోవడం గమనార్హం. మహారాష్ట్ర, కర్ణాటక దర్యాప్తు సంస్థలందించిన వివరాల ప్రకారం దబోల్కర్ హత్యతోపాటు మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో 2015లో వామపక్ష నేత గోవింద్ పన్సారే హత్య కేసులోనూ గోవాకు చెందిన సనాతన సంస్థ, దాని సోదర సంస్థ హిందూ జనజాగృతి పాత్రకు స్పష్టమైన ఆధారాలున్నాయి. 2015 ఆగస్టులో ప్రముఖ కన్నడ కవి, విద్యావేత్త డాక్టర్ ఎంఎం కల్బుర్గిని ధార్వాడ్‌లోనూ, కర్ణాటకకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ గౌరీ లంకేష్‌ను బెంగళూరులో 2017 సెప్టెంబర్‌లోనూ హత్య చేయడానికి ఉపయోగించిన తుపాకీ ఒక్కటేనని దర్యాప్తు సంస్థల పరిశోధనల్లో తేలింది. సనాతన సంస్థకు చెందిన ముఠానే ఈ దారుణాలకు పాల్పడిందని తొలుత నిర్ధారించింది కర్ణాటక పోలీసులే కావడం గమనార్హం. సనాతన సంస్థకు చెందిన ఐదుగురిని ప్రధాన కుట్రదారులుగా పేర్కొన్న సిబిఐ.. ఈ కుట్ర మూలాల్లోకి వెళ్లడంలో, కీలక పాత్రదారులను గుర్తించడంలో వైఫల్యం మూటగట్టుకుంది. హేతువాదులు, ప్రజా చైతన్యం కోసం కృషి చేసేవారు, రచయితలు, జర్నలిస్టులు%ఔ% ఇలా ఒక జాబితా తయారు చేసుకుని దారుణంగా హత్యలు చేసిన ఈ ముఠా ఆటకట్టించకపోవడం క్షమార్హం కాదు. 2013 తరువాత రాజకీయంగా వచ్చిన మార్పులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు ఈ కేసుపై ప్రభావం చూపాయి. ఈ కేసును మహారాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేయడంతోపాటు నిందితులందరికీ శిక్ష పడేలా చేయాలి. మూఢ నమ్మకాలను నిర్మూలించడానికి విజ్ఞానాన్ని, ఆలోచనలను పెంచడంతోపాటు అందుకు అవసరమైన చట్టాలు చేయాలని పోరాడిన దబోల్కర్ ఆశయాల సాధనకు చేసే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలి. దబోల్కర్ హత్య కేసుతోపాటు గోవింద్ పన్సారే, డాక్టర్ కల్బుర్గి, గౌరీ లంకేష్ హత్యల వెనుకవున్న కుట్రలను బయటపెట్టి, భాగస్వాములందరినీ, ముఖ్యంగా హత్యల వెనుక ఉన్న సైద్ధాంతిక సూత్రధారులను శిక్షించినప్పుడే ఈ కేసులో న్యాయం జరుగుతుంది.

# ఆరోగ్య హక్కు చట్టం అవసరం



ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాలను అనుసరించి%ఔ%ఆరోగ్యానికి సరిపడా బడ్జెట్ కేటాయింపులు చేయాలి. ప్రజలందరికి రక్షిత మంచినీరు, సమతుల ఆహారం అందించాలి. పటిష్ట ఆసుపత్రుల వ్యవస్థ, సరిపడ ఆరోగ్య, వైద్య సిబ్బంది, ఆసుపత్రులలో మౌలిక వసతులను కల్పించాలి. దీనితో పాటు ప్రజలందరికి అందుబాటు ధరల్లో మందుల లభ్యత మొదలగునవన్నీ కల్పించడం ద్వారా రోగులకు ఉపశమనం కల్గించడం ప్రధానంగా ప్రభుత్వ బాధ్యత. కానీ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. మందుల ధరలను నియంత్రించే బాధ్యత నుండి అడ్డగోలుగా తప్పుకున్నది. అసలే వైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ధరల పాలసీ రోగులపై మరింత భారం అవుతుంది. ఇటీవల ఏప్రిల్ 1వ తేదీ నుండి 800 రకాల మందుల ధరలు పెరగడం ఈ విధానంలో భాగమే. మందుల కంపెనీ యజమానులకు అనుకూల విధానాలు చేయడంలో మోడీ ప్రభుత్వం ఏ మాత్రం వెనకాడటం లేదు. ఈ ధరాఘాతం బి.పి, షుగర్ (పట్టిక) మాత్రమేగాక%ఔ%అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందుల పైనా పడి ప్రజలు భారం మోయలేకున్నారు. ప్రభుత్వ విధానాలే అనుకుంటే%ఔ%ఇటు మందుల కంపెనీల అనైతిక వ్యాపార విధానాలు బజారులో పెచ్చుమీరుతున్నాయి. వైద్యులను, ఫార్మసీల యజమానులను ప్రలోభపెట్టడం, విపరీతమైన కమీషన్లు-ప్రోత్సాహకాలు ఇవ్వడం, విదేశీ యానాలు, ఖరీదైన బహుమతులు ఇవ్వడం, బల్క్ పర్చేజ్ పేరుతో ఆసుపత్రులు, ఇన్‌స్టిట్యూషన్ల పర్చేజ్ పేరిట డిపార్టుమెంటు సిబ్బందికి విపరీతమైన లాభాల మార్జిన్లు ఆఫర్ చేయడంతోపాటు, బల్ల కింద లంచాల వరకు అన్ని రకాల అనైతిక చర్యలకు మందుల కంపనీల యాజమాన్యాలు పాల్పడుతున్నాయి. ఈ ఫార్మా కంపెనీల మందుల అమ్మకాల విధానాలపై చట్టపరమైన నియంత్రణ వుండాలని చాలా సంవత్సరాలుగా జన్ స్వాస్థ్య అభియాన్ (జె.ఎస్.ఎ), ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎమ్.ఆర్.ఎ.ఐ), ఆల్ ఇండియా డ్రగ్ యాక్షన్ కమిటీ (ఎ.ఐ.డి.ఎ.సి) వంటి స్వచ్ఛంద సంస్థలు పోరాడుతున్నాయి. యుసిపిఎంపి ముసాయిదాను చట్టం చేసి, పటిష్టంగా అమలు చేసి, చట్టాన్ని ఉల్లంఘించే యజమానులను శిక్షించాలని పోరాడుతున్నాయి. కానీ కార్పొరేట్ అనుకూల మోడీ ప్రభుత్వం కనీసం యు.సి.పి.ఎం.పి పై పార్లమెంటులో చర్చించకుండా, దాన్ని చట్టంగా కాకుండా కేవలం కంటి తుడుపు చర్యగా స్వచ్ఛందంగానే ఈ కోడ్‌ని అమలు చేసుకోమని ఫార్మా కంపెనీలకు అప్పచెప్పింది. అంటే ఫార్మా కంపెనీ యజమానుల కమిటీ సభ్యులే మందుల మార్కెటింగ్‌లో కంపెనీలు ఈ కోడ్ అమలు చేసే రీతిని సమీక్షించి నివేదిక ఇస్తారన్నమాట. పర్యవసానంగా మందుల కంపెనీలు నిర్ద్వంద్వంగా రోగులను లూటీ చేసే పరిస్థితి ఇంకా పెరుగుతున్నది.

యుసిపిఎంపి చట్టాన్ని అమలు చేసి రోగులకు ఉపశమనం కల్పించాల్సిన మోడీ ప్రభుత్వం చాలా ఉదాసీనంగా వ్యవహరించడానికి కారణం ఇటీవల ఎన్నికల బాండ్ల ద్వారా మందుల కంపెనీలు బిజెపికి కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం. ఈ వ్యవహారం కంపెనీలకు ప్రభుత్వానికి మధ్య జరిగిన క్విడ్ ప్రో కో అని అర్థం చేసుకోవాలి. ఎస్‌బిఐ ఎలక్టోరల్ బాండ్ల డేటా గమనిస్తే మన దేశంలో కేవలం 9 బడా మందుల కంపెనీల యజమానులే బిజెపికి 400 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్ల ద్వారా చందా ఇచ్చారు. ఇంకా చిన్నా పెద్దా కంపెనీలు కలసి ఎన్ని కోట్ల రూపాయల చందాలు ఇచ్చాయో తెలియాలి. ఇది పెద్ద స్కామ్. ఈ ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చిన కంపెనీల జాబితాలోని ఒక కంపెనీయే చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటమాడే నాసిరకం మందులు తయారు చేసినట్టుగా ఇటీవల చాలా వార్తలు పత్రికల్లో రావడం చూశాం. యుసిపిఎంపి చట్టం అమలు లేకపోవడంవల్లే బాబా రాందేవ్ లాంటి వ్యాపారవేత్తలు బిజెపి ప్రభుత్వ వత్తాసుతో తమ పతంజలి ఉత్పత్తులపై తప్పుడు ప్రకటనలు, తప్పుడు మార్కెటింగ్ విధానాలతో ఇష్టారాజ్యంగా వ్యాపారాన్ని విస్తరించుకోవడం, దానిపై ఇటీవల సుప్రీం కోర్టు పతంజలి కంపెనీపై సీరియస్ అవ్వడం, పతంజలి కంపెనీ బహిరంగ క్షమాపణ చెప్పడం చూశాం. గణాంకాల ప్రకారం మన దేశంలో 47 నుంచి 50 శాతం వైద్య ఖర్చును ప్రజలు తమ జేబుల నుండే పెట్టుకుంటున్నారు. అసలే ఒక పక్క ద్రవ్యోల్బణం పెరుగుతూ ప్రజల ఆదాయాలు తగ్గుతూ, పెరుగుతున్న నిత్యావసర ధరలు, విద్య, ఇతర రోజువారీ ఖర్చులు సగటు మనిషికి పెనుభారం అవుతుంటే ప్రభుత్వం%ఔ%రోగాల చికిత్సలు, మందులు ఇతర వైద్య ఖర్చులపై విపరీతమై జిఎస్‌టి పన్ను భారం వేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజారోగ్య వేదిక (పిఎవి), జన్ స్వాస్థ్య అభియాన్ (జెఎస్ఎ) వంటి సంస్థలు ఆరోగ్య హక్కు చట్టంగా తేవాలని అప్పుడే ప్రజలందరికి వైద్య ఖర్చుల భారం నుండి ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వాలను డిమాండు చేస్తున్నాయి. 2024 ఎన్నికల నేపథ్యంలో పిఎవి ఆరోగ్య హక్కు చట్టం ముసాయిదాని రూపొందించి అన్ని రాజకీయ పార్టీలకు పంపించింది. అలాగే తమ మ్యానిఫెస్టోలో ఆరోగ్య హక్కు చట్టంపై అన్ని పార్టీలు తమ విధానం తెలియజేయాలని డిమాండు చేసింది. కేవలం వామపక్ష పార్టీలు మినహా ఏ ఇతర రాజకీయ పార్టీలు సానుకూలంగా స్పందించలేదు. పాలక, ప్రతిపక్ష పార్టీలన్నీ హెల్త్ ఇన్సూరెన్సే సంజీవని అని ప్రజల్ని మభ్యపెడుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన మేరకు ప్రతీ ప్రభుత్వం జిడిపిలో 5 శాతాన్ని బడ్జెట్ ప్రజారోగ్యంపై కేటాయించాలి. మన దేశంలో ప్రభుత్వాలు 1.5 శాతం-1.8 శాతం మించి కేటాయింపులు చేయడం లేదు. ఇంత తక్కువ బడ్జెట్‌లో ప్రైమరీ ఆసుపత్రులను మొదలుకొని టెర్షియరీ కేర్ ఆసుపత్రుల వరకు ఉన్నత ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పించడం, మందులు/వైద్య పరికరాలు, ఆసుపత్రుల నిర్వహణ, అంబులెన్సుల నిర్వహణ, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సరిపడ వైద్య ఆరోగ్య సిబ్బంది నియామకాలు, వారి జీతాలు%ఔ%ఎలా సాధ్యం? తక్కువ బడ్జెట్ కేటాయింపుల కారణంగానే ప్రైమరీ కేర్ మొత్తం నిర్వీర్యం అయ్యింది. ప్రభుత్వాలు ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత నుండి పూర్తిగా తప్పుకోడానికి ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ ఇన్సూరెన్సు స్కీములను తీసుకొచ్చాయి. రోగుల భవిష్యత్ అంతా ఆసుపత్రుల యాజమాన్యాలు, ఇన్సూరెన్సు కంపెనీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. ఇన్సూరెన్స్ విధానంలో ఆసుపత్రులు-ఇన్సూరెన్స్ కంపెనీలు కుమ్మక్కై మరింత దోపిడి చేసే అవకాశం ఉంది. కాగ్ నివేదిక ప్రకారం 2022-23లో ఆయుష్మాన్ భారత్ స్కీము అమలులో 13,51,299 కేసులు నకిలీవని తేల్చింది. ఈ నివేదికపై మోడీ ప్రభుత్వం మౌనం వహించింది.

కరోనా కాలంలో సంభవించిన లక్షల మరణాలు, ఆసుపత్రులలో ఆక్సిజన్ మొదలుకొని పడకలు, మందులు, వైద్య పరికరాల అందుబాటు, సిబ్బంది కొరత ఇలా ప్రతీ అంశంలో మన ఇన్సూరెన్సు మోడల్ ఆరోగ్య వ్యవస్థలో లోపాలు బయటపడ్డాయి. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీయాల్సి వచ్చింది. అదే సమయంలో ధనికులకు మాత్రం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందాయి. పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారు. అందుకే మన దేశంలో ఆరోగ్య హక్కు చట్టంతో మాత్రమే ప్రజల ఆర్థిక అసమానతలతో తావు లేకుండా అందరికి సామానంగా వైద్యం అందించడం సాధ్యమవుతుంది. ఆరోగ్య హక్కు చట్టం లేనంతకాలం ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు జవాబుదారీగా ఉండజాలదు.

ఇప్పటికైనా ఆరోగ్యం అన్న సబ్జెక్టు ఒక రాజకీయ అంశంగా ప్రజలు గుర్తించి పాలకులను ఆరోగ్య హక్కు చట్టం తెచ్చి అమలు చేసే రీతిలో ఒత్తిడి చేయాలి. అలాగే ప్రభుత్వాలు కూడా చికిత్స కంటే వ్యాధి నివారణే ప్రధానం అనే విధానం రూపొందించాలి. ఆరోగ్య శ్రీ / ఆయుష్మాన్ భారత్ కేటాయింపులను ఆరోగ్య బడ్జెట్‌గా కాకుండా హెల్త్ ఇన్సూరెన్స్ ఖర్చుగా పేర్కొనాలి. ఆరోగ్య బడ్జెట్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాలు అమలు చేస్తూ, కావాలంటే వేరేగా హెల్త్ ఇన్సురెన్సుపై నిధులు ఖర్చు చేయాలి. ప్రజారోగ్య వేదిక రూపొందించిన ఆరోగ్య హక్కు ముసాయిదానుఎన్నికలైన వెంటనే కొత్త ప్రభుత్వం అసెంబ్లీలో చర్చకు పెట్టి, చట్ట రూపకల్పన చేసి తక్షణం అమలు చేయాలి.

# అమెరికా విద్యార్థి ఉద్యమం

పాలస్తీనా ప్రాంతమైన గాజాలో ఇజ్రాయిల్ మిలిటరీ రఫా, తదితర ప్రాంతాల్లో మారణకాండను తీవ్రం చేస్తోంది. చివరకు ఐరాస తరఫున పనిచేస్తున్న సహాయ సిబ్బందిని కూడా వదలటం లేదు. సోమవారం జరిపిన దాడుల్లో ఐరాస తరఫున పనిచేస్తున్న వారిలో మన దేశానికి చెందిన వ్యక్తి మరణించాడు. రఫా లోని ఐరోపా ఆసుపత్రికి ఒక వాహనంలో ఇతరులతో కలసి వెళుతుండగా ఇజ్రాయిల్ మిలిటరీ జరిపిన దాడిలో అతడు మరణించగా మిగిలిన వారికి గాయాలయ్యాయి. గతేడాది అక్టోబరు ఏడు నుంచి ఇప్పటి వరకు 35 వేల మందికి పైగా మరణించారు. వారిలో 70 శాతం పైగా పిల్లలు, మహిళలు ఉన్నారు. పాలస్తీనియన్ల ఊచకోత గురించి అణు మాత్రమైనా పట్టని అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు యూదు వ్యతిరేకత పెరుగుతోందని మాత్రం గుండెలు బాదుకుంటున్నాయి. ఆ సాకుతో ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయి. కొద్ది వారాల క్రితం అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాలోనే ప్రారంభమైన ఉద్యమం ఇప్పుడు కెనడా, ఐరోపా ముఖ్యంగా బ్రిటన్‌కు విస్తరించింది. రఫా మీద దాడులను అంగీకరించేది లేదన్నది అమెరికా ఉత్తుత్తి బెదిరింపు మాత్రమే అని తేలిపోయింది. మంగళవారం నాటికి అందిన సమాచారం మేరకు ఆ నగరం పరిసరాలలో ఉన్న 14 లక్షల మంది జనాభాలో సగం మంది దాడులను తప్పించుకొనేందుకు ఇతర ప్రాంతాలకు పారిపోయారు. ప్రతి మతంలోనూ దురహంకారులు ఉంటారు. దానికి యూదు అతీతం కాదు. ఐరోపాలో ముందుకు తెచ్చిన యూదు వ్యతిరేకత వారిని అష్టకష్టాలపాలు చేసింది. లక్షలాది మంది ప్రాణాలు తీసింది. ఆ దుర్మార్గాన్ని యావత్ ప్రపంచం ఖండించింది. కానీ ఇప్పుడు అదే మత ప్రాతిపదికన ఏర్పడిన ఇజ్రాయిల్ పాలకుల అరబ్ లేదా ముస్లిం వ్యతిరేకతను అనేక పశ్చిమదేశాలు నిస్సిగ్గుగా సమర్థిస్తున్నాయి. పాలస్తీనా సాగిస్తున్న మారణకాండకు మద్దతు ఇస్తున్నాయి. దానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించి మానవ హక్కులను కాపాడాలని కోరుతున్నారే తప్ప యూదు వ్యతిరేకతను ముందుకు తీసుకురాలేదు. ఇజ్రాయిల్ పాలకులు యూదు దురహంకారులు తప్ప అక్కడ ఉన్న సామాన్య పౌరులందరూ అలాంటి వారే అనటం లేదు. ఐరాస తీర్మానం ప్రకారం పాలస్తీనా ఏర్పడకుండా అడ్డుకుంటున్నది అక్కడి పాలకులు, యూదు ఉన్మాదం తలకెక్కించిన మిలిటరీ, వారిని తమ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్న పశ్చిమ దేశాలు తప్ప పౌరులు కాదు. పాలస్తీనాలోని గాజా, పశ్చిమ గట్టు, తూర్పు జెరూసలెం ప్రాంతాలలోని పౌరులపై దశాబ్దాల తరబడి సాగిస్తున్న దమనకాండ గురించి తన పౌరులకు బోధ చేసేందుకు ఎన్నడూ ఒక చట్టం చేయని అమెరికా పార్లమెంటు దిగువసభ ఇటీవల "యూదు వ్యతిరేక జాగృతి బిల్లు" తెచ్చింది. దానికి 91 మంది వ్యతిరేకంగా ఓటు వేయగా 320 మంది మద్దతు తెలిపారు. యూదు వ్యతిరేకత అమెరికాలో ఉన్న యూదు విద్యార్థుల మీద ప్రభావం చూపుతుందని చట్టం ప్రకటించింది. దాన్ని సెనెట్ కూడా ఆమోదిస్తే అధ్యక్షుడి ఆమోదంతో చట్టంగా మారుతుంది. ఒకసారి అది ఉనికిలోకి వస్తే వివాదాస్పద యూదు వ్యతిరేక నిర్వచనాలతో విద్యార్థులు, ఇజ్రాయిల్ దమనకాండపై గళమెత్తే ఇతరులను అణచివేసే అవకాశం ఉంది. ఈ బిల్లును సెనెట్ ఆమోదించకూడదని అనేక మంది కోరుతున్నారు. విద్యార్థులు చేస్తున్నది మరొక యుద్ధ వ్యతిరేక ఉద్యమం కాగా దాన్ని యూదు వ్యతిరేకమైనదిగా పశ్చిమ దేశాల మీడియా చిత్రించటం పాలక వర్గాల కనుసన్నలలో నడవటం తప్ప మరొకటి కాదు.

గతంలో వియత్నాంపై జరిపిన దురాక్రమణ, హత్యాకాండ, అత్యాచారాలకు నిరసనగా అమెరికా యువత పెద్ద ఎత్తున నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. చివరకు బతుకు జీవుడా అంటూ అమెరికన్లు అక్కడి నుంచి పారిపోయి వచ్చారు. అక్కడ కనీసం 30 లక్షల మంది అమాయక పౌరులను అమెరికన్ సైనికులు హతమార్చారు. గతంలో వియత్నాంలో మాదిరి ఇప్పుడు గాజాలో జరుగుతున్న మారణ కాండలో అమెరికా ప్రత్యక్ష భాగస్వామి కాదు. ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వటాన్ని వ్యతిరేకించటం అమెరికా యువతలో పెరిగిన చైతన్యానికి ఒక నిదర్శనం. గతంలో మాదిరి జరుగుతున్నవాటిని మూసి పెట్టటం ఇప్పుడు సాధ్యం కాదు. అమెరికాలో జరుగుతున్నదాని గురించి ఒక విశ్లేషకుడు ఒక సినిమా కథతో పోల్చాడు. 'మోర్ఫస్' అనే చిత్రంలో ఒక వ్యక్తి తన వద్దకు వచ్చిన ఆశ్రితుడికి ఎరుపు, నీల వర్ణపు రంగుల మాత్రలు ఇచ్చి ఏదో ఒకటి తీసుకోమంటాడు. ఎరుపు రంగు దాన్ని సేవించిన వారికి తమ చుట్టూ జరుగుతున్న భయంకర అంశాలన్నీ కనిపిస్తాయి. అదే నీలి రంగు మాత్ర వేసుకుంటే నిజంగా జరుగుతున్నదాన్ని మరిపింపచేస్తుంది. ఆ సినిమాలో ఆశ్రితుడు ఎర్ర రంగు మాత్ర తీసుకున్నట్లుగా ఇప్పుడు అమెరికా సమాజంలోని నవ తరం కూడా అదే మాదిరి పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ జరుపుతున్న అకృత్యాలను చూస్తున్నారని, వ్యతిరేకంగా స్పందిస్తున్నారని పేర్కొన్నాడు. ఈ సందర్భంగా జరుగుతున్న చర్చలో ఒక్క ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వటమే కాదు తమ ప్రభుత్వం అనేక చోట్ల ఉగ్రవాద వ్యతిరేక చర్యల పేరుతో జరుపుతున్న దారుణాలను కూడా ఇప్పుడు విద్యార్థులు స్పష్టంగా చూస్తున్నారు. అమెరికా జరుపుతున్న దారుణాలను ప్రపంచం చూస్తున్నప్పటికీ ఇటీవలి కాలంలో అమెరికన్లు వాటిని ఏ మేరకు గమనించారన్న చర్చ ఒకటి ఉంది. ఏదైనా శృతి మించితే వారు కూడా స్పందిస్తారని తాజా పరిణామాలు వెల్లడిస్తున్నాయి. పాలస్తీనా విముక్తి కోసం పోరాడుతున్నవారిని ఉగ్రవాదులని అమెరికా ఎప్పటి నుంచో చిత్రిస్తున్నది. ప్రతి దేశంలో సామ్రాజ్యవాదం, నిరంకుశ పాలకులు చేసింది అదే. ఉగ్రవాదంపై పోరు పేరుతో అమెరికా సాగిస్తున్న చర్యలతో నిజానికి ఉగ్రవాదం పెరిగింది తప్ప తగ్గలేదు. అనేక మందిని ఉగ్రవాదులుగా మార్చిందంటే అతిశయోక్తి కాదు. బ్రౌన్ విశ్వవిద్యాలయం జరిపిన ఒక విశ్లేషణ ప్రకారం వివిధ దేశాలలో అమెరికా కారణంగా 45 లక్షల మంది మరణించారు. వారిలో అమెరికా మిలిటరీ ప్రత్యక్షంగా తొమ్మిది లక్షల మందిని చంపివేసింది. కనీసం 3.8 కోట్ల మంది తమ నెలవులు తప్పారు. ఎమెన్ అంతర్యుద్ధంలో అమెరికా మద్దతు, పథకం ప్రకారం జోక్యం చేసుకున్న సౌదీ అరేబియా కారణంగా దశాబ్ది కాలంలో 2.33 లక్షల మంది మరణించారు. ఐరాస కార్యాలయం 2020లో చెప్పినదాని ప్రకారం వారిలో ఆహారం, ఆరోగ్యసేవలు, మౌలిక సదుపాయాల లేమి వంటి పరోక్ష కారణాలతో మరణించిన వారు 1.31 లక్షల మంది ఉన్నారు. ఇటీవలి ప్రపంచ పరిణామాల్లో సౌదీ అరేబియా-ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఎమెన్‌లో జోక్యానికి స్వస్తి పలికింది. సద్దాం హుస్సేన్‌ను తమ పలుకుబడి కిందకు తెచ్చుకొనేందుకు ఇరాక్‌పై అమెరికా అమలు జరిపిన ఆంక్షల కారణంగా ఐదు లక్షల మంది పిల్లలు మరణించారని అంచనా. ఇంకా ఇలాంటి అనేక దారుణాల్లో తమ నేతల, దేశ పాత్ర గురించివిశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో గుడారాలు వేసుకొని నిరసన తెలుపుతున్న విద్యార్థులు అరచేతిలో అందుబాటులో ఉన్న సమాచారాన్ని అధ్యయనం చేస్తున్నారు.

అమెరికా ప్రత్యక్షంగా పాల్గొనటమే కాదు, అనేక దేశాల పాలకులను ప్రోత్సహించి లక్షలాది మంది మరణాలకు బాధ్యురాలైంది.